RNI: TELTEL12215

https://youtube.com/@UstudioTV
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com




RANGAREDDY, EDITION : 01, VOLUME :157 EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 21 OCTOBER 2023 PAGES:8, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 157 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 21 అక్టోబర్ 2023 పేజీలు : 8 వెల : 5/-

# దొరల తెలంగాణ మనకొద్దు

- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్‌దే అధికారం
- ఆత్మహత్యల చదువులు ఆగేదెప్పుడు..?
- జగిత్యాల సభలో రాహుల్ గాంధీ



కరీంనగర్ - ప్రభాత సూర్యుడు

సింహాలు సింగిల్‌గానే కాదు.. గుంపులుగా కూడా వస్తాయ్ అంటున్నారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ. తెలంగాణాలో కాంగ్రెస్ సింహాలు గర్జిస్తున్నాయ్.. రాబోయేది బబ్బర్ షేర్ తెలంగాణా అన్నారు. ప్రజల తెలంగాణా కోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణాలో తమ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే, నాలుగు నెలల్లోనే ఓబీసీ కులగణన చేపట్టి.. వాళ్లకు రావల్సిన వాటా వాళ్లకు దక్కేలా చర్యలు తీసుకుంటా మన్నారు. తెలంగాణాకు జరిగిన అన్యా యాన్ని ఈ క్యాస్ట్ సెన్సస్‌తోనే పూడుస్తామని జగిత్యాల సభలో ప్రామిస్ చేశారు రాహుల్. బీజేపీ, బీఆర్ఎస్‌లపై ఫైరయ్యారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ప్రజా తెలంగాణ కోరుకుంటే..దొరల తెలంగాణ వచ్చిందని విమర్శించారు. ఓబీసీ కులగణనను ఎందుకు వ్యతిరే కిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. బలహీన వర్గాల కులగణన చేపడతామని స్పష్టం చేశారు. కులగణన అనేది దేశానికి ఎక్స్‌రే లాంటిదన్నారు రాహుల్ గాంధీ. తెలం గాణాకు జరిగిన అన్యాయాన్ని ఈ క్యాస్ట్ సెన్సస్‌తోనే పూడుస్తామని జగిత్యాల సభలో ప్రామిస్ చేశారు రాహుల్. మీ కోసం నేనున్నా ఢిల్లీలో మీకోసం పోరాడడానికి నేను సైనికుని లాగా ఉన్నానని రాహుల్ గాంధీ అన్నారు. జగిత్యాల కార్నర్ మీటింగ్ లో రాహుల్ మాట్లాడుతూ.. లోక్ సభ సభ్యత్వం రద్దు చేశారని.. రాహుల్ ఉంటున్న ఇల్లు తీసుకున్నారని మండి

మిగతా 2లో



## గజ్వేలు నాయకులతో
# కేసీఆర్ సమావేశం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సీఎం కేసీఆర్ ఇవాళ భేటీ కానున్నారు. గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని ఈటల ప్రకటించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఈటల రాజేందర్ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవాళ తన నియోజక వర్గంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. మేడ్చల్ జిల్లా అంతాయిపల్లి గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఈరోజు సమావేశం జరగనుంది. గజ్వేల్‌లో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రి హరీశ్‌రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ

మిగతా 2లో

# పట్టాలెక్కిన మరో హైస్పీడ్ ట్రైన్

లక్నో- ప్రభాత సూర్యుడు




ఘజియాబాద్‌లోని వసుంధర సెక్టార్-8లో నిర్మించిన స్టేషన్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ 'నమో భారత్'ను జెండా ఊపి ప్రారంభించారు. శనివారం నుంచి సామాన్య ప్రజల కోసం ర్యాపిడ్ రైలు సేవలు ప్రారంభం కానున్నాయి. మొదటి దశలో ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ కారిడార్‌లో 17 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. ఈ ప్రయాణం 12 నిమిషాల్లో పూర్తవుతుంది. ఈ కారిడార్ పొడవు 82 కి.మీ. ఇందులో 14 కి.మీ ఢిల్లీలో మరియు 68 కి.మీ ఉత్తరప్రదేశ్‌లో ఉంది.పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ సౌకర్యం కలిగిన నమో భారత్ రైళ్లలో ఇరువైపులా 2 లేఅవుట్లో సీట్లు, నిలబడేందుకు విశాలమైన ప్రదేశం, లగేజ్ ర్యాక్లు ఉంటాయి. సీసీటీవీలు, ఎమర్జెన్సీ డోర్ ఓపెనింగ్ వ్యవస్థ, ఛార్జింగ్ పాయింట్లు వంటి అధునాతన సౌకర్యాలు కల్పించారు. ఈ రైళ్లు ఉదయం 6 నుంచి రాత్రి 11 వరకు ప్రతి 15 నిమిషాలకు ఒక సర్వీసు ఉంటుంది. ఈ రైళ్ల గరిష్ఠ వేగం 160 కి.మీ. అయినా.. అంతకంటే కొంచెం తక్కువ వేగంతోనే నడపునున్నట్టు అధికారులు వెల్లడించారు.నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఔఅఖీఅ) ఔఅఖీలో ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఖీఖీూ) యొక్క నెట్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది, ఇది ఢిల్లీ మెట్రో యొక్క వివిధ మార్గాలతో అనుసంధానించబడుతుంది. ఇది

మిగతా 2లో

# కేసులు..వాయిదాలు..!

విజయవాడ, న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. నవంబర్ 9కు విచారణ వాయిదా వేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. ముందస్తు బెయిల్ పై జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం శుక్రవారం బెయిల్ పిటిషన్ పై విచారించింది. తొలుత నవంబర్ 8కు వాయిదా వేయగా, చంద్రబాబు తరపు న్యాయవాదుల విజ్ఞప్తితో నవంబర్ 9కు వాయిదా వేసింది. అప్పటివరకూ పీటీ వారెంట్ పై యథాతథ స్థితి కొనసాగించాలని, చంద్రబాబును అరెస్ట్ చెయ్యొద్దని సుప్రీం ఆదేశించింది. కాగా, ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టేయగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు, స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై నవంబర్ 8న తీర్పు ఇస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ కేసులో ఇప్పటికే ఇరు వర్గాలు వాదనలు ముగియగా తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. స్కిల్ స్కాం కేసు తర్వాతే ఫైబర్ నెట్ సంగతి చూస్తామని స్పష్టం చేసింది.అటు, స్కిల్ స్కాం కేసులోనూ చంద్రబాబుకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆయన లీగల్ ములాఖత్ ల పెంపు పిటిషన్ విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ప్రతివాదుల పేర్లు చేర్చకపోవడంపై న్యాయమూర్తి అభ్యంతరం తెలిపారు. సరైన లీగల్ ఫార్మాట్ లో పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లకు న్యాయమూర్తి సూచించారు. ప్రతివాదుల పేర్లు లేనందున ప్రస్తుతం విచారణ అవసరం లేదని పిటిషన్ ను కొట్టేసింది. దీంతో చంద్రబాబు లాయర్లకు రోజుకు ఒకసారి మాత్రమే ములాఖత్ ఉండనుంది. కాగా, వివిధ కేసుల్లో విచారణ ఉన్నందున రోజుకు మూడుసార్లు ములాఖత్ పెంచాలని చంద్రబాబు తరపు లాయర్లు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో టెండర్ కేటాయింపు దశ నుంచి ప్రాజెక్ట్ పూర్తయ్యే

మిగతా 2లో



## గజ్వేలు నాయకులతో
# కేసీఆర్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

డాక్టర్ యాదవరెడ్డిలను ముఖ్యమంత్రి ఇప్పటికే నియమించారు. ఈరోజు జరిగే సమావేశంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితోపాటు ముఖ్య నేతలు పాల్గొంటారని సమాచారం.ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బహిరంగ సభల్లో ప్రసంగించాల్సి ఉండడంతో సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయలేక పోతున్నారు. అందుకే ఈ సమావేశానికి ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 నుంచి 25 మంది కీలక కార్యకర్తలను పిలిపించి ప్రచార బాధ్యతలపై దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. గజ్వేల్‌లో ఈటల రాజేందర్ పోటీ చేస్తారని ప్రకటించిన నేపథ్యంలో గజ్వేల్‌కు చెందిన పలువురు నేతలు ఈటెలతో సంప్రదింపులు జరిపినట్లు తెలియడంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈటల ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు కావడం, నియోజకవర్గంలో 50 వేలకు పైగా ముదిరాజ్ ఓట్లు ఉండడంతో కేసీఆర్ జాగ్రత్త పడ్డారు. నియోజకవర్గంలో పలువురు ముదిరాజ్ కులస్తులు ఈటెలతో టచ్ లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకరిద్దరు నేతలు కూడా సమావేశాలు పెట్టి ఎన్నికలకు మద్దతిస్తామని బహిరంగంగానే ప్రకటించారు.ఈ నేప థ్యంలో ముఖ్య మంత్రి ఈ కీల క కార్య క ర్త ల స మావేశం నిర్వ హించ డం ప్రాధాన్యం సంత రించుకుంది. ముఖ్యమంత్రి 2004 వరకు సిద్దిపేట నుంచి పోటీ చేసి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు, ఆ తర్వాత రెండు దఫాలు ఎంపీగా పోటీ చేశారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం నుంచి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత మంత్రి హరీశ్ రావును రంగంలోకి దించారు. 2014లో తెలంగాణకు వచ్చిన తర్వాత గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత 2018లో కూడా ఇక్కడి నుంచి పోటీ చేసి గెలిచి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈసారి గజ్వేల్‌తో పాటు ముఖ్యమంత్రి కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేస్తున్నారు.

# కేసులు..వాయిదాలు..!

(మొదటిపేజీ తరువాయి)

వరకు అనేక అవకతవకలు జరిగాయని, ఇది ప్రభుత్వానికి గణనీయమైన నష్టానికి దారి తీసిందని అఎఆ ఆరోపించింది. పర్యవసానంగా, ఈ గవర్నెన్స్ అథారిటీ మాజీ సభ్యుడు ఎస్.వేమూరి హరికృష్ణ ప్రసాద్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర (ఐఎన్‌సీఏపీ) సీఎండీ కె. సాంబశివరావు, టెరాసాఫ్ట్‌వేర్ ఎండీ తుమ్మల గోపీచంద్, హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కంపెనీతో సహా పలువురిపై సీఐడీ ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసిందని ఐఏఎన్ఎస్ నివేదిక పేర్కొంది. టెండర్లలోనే కాకుండా నాసిరకం పరికరాలతో ప్రజాధనం దోపిడీ చేశారని సీఐడీ అధికారులు ఆరోపించారు. 2015 నుంచి 2018 వరకూ చంద్రబాబు హయాంలోనే ఈ కుంభకోణం జరిగిందని, రూ.114 కోట్లకు పైగా ప్రజాధనాన్ని లూటీ చేశారని అభియోగాలు మోపారు. 2021లో ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. బ్లాక్ లిస్టులో ఉన్న టెరా కంపెనీకి అప్పట్లో టెండర్ కేటాయించినట్లు చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐడీ అధికారులు చెబుతున్నారు.

# 10 మంది అభ్యర్థులు ఎవరు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఒకే సారి 115 మంది అభ్యర్థులను ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ రాగానే వారికి బీఫామ్స్ కూడా పంపిణీ చేశారు.? మూడు రోజులుగా పంపిణీ జరుగుతోంది. అయితే అయితే ఇప్పటి వరకూ 105 మందికి మాత్రమే బీఫామ్స్ పంపిణీ చేసినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికీ పది మందికిపైగా బీఫామ్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నెల 15న 69 మందికి, ఆ మరుసటి రోజు 28 మందికి కేసీఆర్బీఫాంలు ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న వాటిలో ఇందులో ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించని నర్సాపూర్, గోషామహల్, నాంపల్లి స్థానాలు కూడా ఉన్నాయి. వీరిలో కొంత మందికి మార్పు తప్పదన్న వాదన వినిపిస్తోంది. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అభ్యర్థిత్వంపై గులాబీ బాస్ నిర్ణయం మార్చుకున్నారని చెబుతున్నారు. అభ్యర్థిగా అబ్రహం పేరు ప్రకటించినప్పటికీ ఇప్పటికీ బీఫామ్ ఇవ్వలేదు. అలంపూర్ నుంచి మరో అభ్యర్థిని రంగంలోకి దింపే యోచనలో అధిష్టానం ఉంది. ఆ స్థానానికి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి నిశితంగా పరిశీలన చేసి మరో నేతను బరిలోకి దింపాలని రిపోర్టు ఇచ్చారని అంటున్నారు. స్థానిక నేత విజయుడి పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్వయంగా కేసీఆరే ప్రకటించబోతున్నారని తెలిసింది. దీంతో బీఫామ్‌లు దక్కని అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయట. బీఫామ్ చేతికొచ్చేవరకూ తాను అభ్యర్థిని, పోటీచేస్తున్నాననే విషయం మరిచిపోవాలని తమ అనుచరులు, ముఖ్య కార్యకర్తలతో నేతలు చెబుతున్న పరిస్థితి కొన్ని నియోజకవర్గాల్లో నెలకొంది.కేసీఆర్ అందరికీ ఒకే సారి కాకుండా విడతల వారీగా ఇస్తున్నారు. స్టేషన్ ఘన్ పూర్ అభ్యర్థిగా కడియం శ్రీహరిని ప్రకటించినా మూడు రోజుల పాటు బీఫాం ఇవ్వలేదు. గురువారం ప్రగతి భ వన్ లో కడియం శ్రీహరికి బీఫాం ఇచ్చారు. అక్కడ తానే అభ్యర్థిగా ఉంటానంటూ రాజయ్య చెప్పుకుంటూ వస్తున్నాయి. ఇలాంటి కొన్ని నియోజకవర్గాల్లో బీఫాం కేసీఆర్ ఇవ్వలేదంటున్నారు. ఒక్క ఆలంపూర్ అబ్రహం పేరును మాత్రం మారుస్తారని అంటున్నారు. అయితే కొత్తగా చేరే వారికి ఇతర పదవులు ఆఫర్ ఇస్తారు కానీ టిక్కెట్ ఇచ్చే చాన్సే లేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. పెండింగ్ పెట్టిన నియోజకవర్గాల్లో నర్సాపూర్, గోషామహల్, నాంపల్లి స్థానాలపై కేసీఆర్ ఇంకా నిర్ణయం తీ?కోలేదు. గోషామహల్, నాంపల్లి..మజ్లిస్ చాయిస్ . నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి మజ్లిస్ గట్టి పోటీ ఎదుర్కొంటోంది. అక్కడ హిందూ అభ్యర్థిని.. మజ్లిస్ చాయిస్ మీదనే నిలబెట్టే అవకాశం ఉంది. గోషామహల్ బీఆర్ఎస్ తరపున ఎవర్ని నిలబెట్టినా పూర్తి బాధ్యత మజ్లిస్ తీసుకునే అవకాశం ఉంది.

# దొరల తెలంగాణ మనకొద్దు





(మొదటిపేజీ తరువాయి)

పద్దారు. మీ ఇల్లు అవసరం లేదు తీసుకోండి.. దేశమంతా నా ఇల్లే అని చెప్పిన అని అన్నారు రాహుల్.. బీసీ జన గణన చేయడానికి మోడీ కేసీఆర్ సిద్ధంగా లేరన్నారు. ఈ ఎన్నిక దొరల తెలంగాణ, ప్రజాతెలంగాణ కు నడుమ మధ్య జరుగుతున్న పోరని అన్నారు. మీరు కోరుకున్నది ప్రజా తెలంగాణ, కానీ వచ్చింది దొరల తెలంగాణ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. చక్కర ఫ్యాక్టరీని కేసీఆర్ సర్కార్ మూసివేయించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ని తెర్పిస్తామన్నారు. పసుపుకు మద్దతు ధర కల్పిస్తామన్నారు. దేశంలో ఉన్న డబ్బు అంత ఆదాని చేతులోకి పోయేలా మోడీ, కెసిఆర్ పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఓబీసీ గణన దేశవ్యాప్తంగా చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రములో కుల గణన చేస్తామన్నారు. ఢిల్లీలో మీకోసం పోరాడడానికి సైనికుని లాగా ఉన్నానని రాహుల్ తెలిపారు. జీవన్ రెడ్డి ఆత్మ నాలుగు దశాబ్దాల నుండి జగిత్యాల ప్రజలతో పెనవేసుకుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యలు చేశారు. అడవిలో సింహాలు ఒంటరిగా కనిపిస్తాయని అన్నారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ లో చాలా పులులు కలిసికట్టుగా బీఆరెస్ తో పోరాడు తున్నాయన్నారు. తెలంగాణ కాంగ్రెస్ గబ్బర్ షేర్ అన్నారు. ఇక కేసీఆర్ ఆటకట్టించడం ఖాయమన్నారు. ఇక్కడితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాహుల్ విజయభేరీ యాత్ర ముగిసింది. కోరుట్ల, మెట్ పల్లి పట్టణాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ రాహుల్ యాత్ర సాగింది. నిజామాబాద్ జిల్లాలో రాహుల్ విజయభేరీ యాత్ర ప్రవేశించింది. రాహుల్ యాత్రకు ప్రజలు సాదరంగా ఆహ్వానించారు.

**దోసెలు వేసిన రాహుల్**

కరీంనగర్ పార్క్ నుంచి మూడో రోజు కాంగ్రెస్ విజయ భేరి యాత్ర ప్రారంభమైంది. జగిత్యాల కార్నర్ మీటింగ్ లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ బయలుదేరారు. కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భాగంగా జగిత్యాలకు వెళుతూ మార్గం మధ్యలో నూకపల్లి ఔంఅ స్టాప్ వద్ద రాహుల్ గాంధీ ఆగారు. స్కూటీపై వెళుతున్న ప్రయాణికులతో ముచ్చటించారు. చిన్నారులకు చాక్లెట్స్ అందించారు. రాహుల్ ని చూసిన ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరారు. అయితే వారితో మాట్లాడిన రాహుల్ పక్కనే వున్న టిఫిన్ బండి వద్దకు వెళ్లారు. దోశ తినాలంటే ఎంత డబ్బు కట్టాలంటూ హాస్యాస్పదం చేశారు. నువ్వు కాదు నేను కూడా దోసె వేయొచ్చా.. అని అడిగారు. బండి వద్ద దానికేమి భాగ్యం వేయండి సార్ అంటూ పక్కకు జరిగాడు. నాకు దోస వేయడం రాకపోతే నేర్పిస్తావా అంటూ అనడం కాసేపు అక్కడి వాతావరణం అంతా నవ్వులపువ్వుల కురిపించారు రాహుల్. అయితే రాహుల్ దోస పిండి తీసుకుని దోసె వేయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఎప్పుడు సభలు, సమావేశాలు అంటూ తిరుగుతూ తినడానికి కూడా టైమింగ్ లేక ప్రజలకోసం సమయాన్ని కేటాయించే రాహుల్ ఇలా ప్రజల్లో ఉండి వారిలో ఒకరై ప్రచారంలో ముందుకు సాగడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాసేపు ఆ బండి వద్దనే ఉండి దోసెని అక్కడి నుంచి జగిత్యాలకు పయనం అయ్యారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని జనసమితి పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ బస్సుయాత్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు తెలంగాణకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని జనసమితి పార్టీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్ కలిశారు. ప్రస్తుతం కరీంనగర్ లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీతో కోదండరామ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని ప్రొఫెసర్ కోదండరామ్‌ను రాహుల్ గాంధీ కోరినట్లు సమాచారం. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కాంగ్రెస్ బలహీనంగా ఉన్న ముదోల్, ఎల్లారెడ్డి, కోరుట్ల, జహీరాబాద్ స్థానాలను గెలవాలని జన సమితి భావి స్తోంది. రాహుల్ గాంధీతో సమావేశం అనంతరం కోదండరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని దాన్ని అంతమొం దించేందుకు పొత్తులపై చర్చించామని అన్నారు. తదుపరి విషయాలు త్వరలో తెలియజేస్తామన్నారు. కోదండరాంతో సమావేశం అనంతరం జగిత్యాల కార్నర్ మీటింగ్ లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ.

# పట్టాలెక్కిన మరో హైస్పీడ్ ట్రైన్

(మొదటిపేజీ తరువాయి)

అల్వార్, పానిపట్ మరియు మీరట్ వంటి నగరాలను ఢిల్లీకి కలుపుతుంది.

**నా బాల్యమంతా అక్కడే గడిచింది**

ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ ర్యాపిడ్ ట్రైన్‌ని ప్రారంభించారు. షహీదాబాద్-దుహాయ్ డిపోట్ మధ్య నడిచే రైలుకి పచ్చజెండా ఊపారు. దేశంలో అందుబాటులోకి వచ్చిన తొలి ఖీవణతినీనిజీశ్రీ ఖీజీజూతిట ఎతీజీనిబతిబి ూాఎబబివఎ ఇదే. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ నవరాత్రుల సందర్భంగా ఈ ర్యాపిడ్ ట్రైన్స్‌ని ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రజలకు అభినందనలు తెలిపారు. భారత్ నిర్దేశించుకున్న కొత్త లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఇదో మైలురాయి అని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే ఇలాంటి కొత్త ప్రాజెక్ట్‌లు ప్రవేశపెడుతున్నట్టు స్పష్టం చేశారు ప్రధాని మోదీ. తన బాల్యంలో ఎక్కువ సమయం రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే గడిపేవాడినని అప్పటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. "భారత్ ప్రతి రంగంలోనూ దూసుకు పోతోంది. భారత్ చంద్రుడిపైనా ల్యాండ్ అయి చరిత్ర సృష్టించింది. ఉ20 సమావేశాలతో ఖ్యాతి మరింత పెరిగింది. ఏషియన్ గేమ్స్‌లో 100కిపై మెడల్స్ సాధించ గలిగాం. 5ఉ నెట్‌వర్క్‌ని కూడా అందుబాటులోకి తీసుకురాగలిగాం. ఈ క్రమంలోనే నమోభారత్‌నీ అందుబాటులోకి తీసుకొచ్చాం. నవ భారతానికి ఇదో ప్రతీక. పూర్తి దేశీయంగా తయారైన ఈ రైళ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది" అత్యాధునికమైన నమో భారత్ రైల్లో ప్రయాణించడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభూతి అన్నారు ప్రధాని. ఇదే సమయంలో తన బాల్యాన్నీ గుర్తు చేసుకున్నారు. నవరాత్రి సందర్భంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. "అత్యాధునిక ట్రైన్ నమో భారత్‌లో ప్రయాణించాను. నాకు ఇది చాలా గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. నా బాల్యమంతా రైల్వే ప్లాట్ ఫామ్‌పైనే గడిపేవాడిని. ఇప్పుడిదే రైల్వే నాకు గొప్ప అనుభూతిని, ఆనందాన్నిస్తోంది. నవరాత్రి వేడుకల సమయంలో ఈ ట్రైన్‌ని ప్రారంభించుకోవడం చాలా గొప్ప విషయం. ఆ కాత్యాయిని దేవి ఆశీర్వాదం మనకి ఎప్పుడూ ఉంటుంది".



**కశ్మీర్‌కు వందేభారత్**

కశ్మీర్‌లోనూ త్వరలోనే వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇదే విషయం వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోగా జమ్ము -శ్రీనగర్ లైన్‌లో వందేభారత్ ట్రైన్ సర్వీస్‌లు అందుబాటులోకి తీసుకొ చ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కశ్మీర్‌తో పాటు ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలోనూ సెమీ హై స్పీడ్ ట్రైన్స్‌ని నడిపే యోచనలో ఉన్నట్టు స్పష్టం చేశారు. ఆ రాష్ట్రానికి రైల్వే లైన్ కన్‌ఫమ్ కాగానే వెంటనే ఈ ట్రైన్స్‌ని అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా మొత్తం 75 వందేభారత్ రైళ్లను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది కేంద్ర ప్రభుత్వం. దీంతో పాటు రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లకి ప్రత్యామ్నాయంగా వందేభారత్ స్లీపర్ ట్రైన్స్‌నీ అందుబాటులోకి తీసుకురానుంది. జమ్ము-శ్రీనగర్ రైల్వే లైన్ క్లియర్ అయిన వెంటనే వందేభార్ ట్రైన్‌ని నడుపుతామని స్పష్టం చేశారు అశ్విని వైష్ణవ్. ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఇది పూర్తవుతుందని చెప్పారు. కశ్మీర్‌లోని వాతావరణానికి తగ్గట్టుగా రైళ్లని డిజైన్ చేస్తామని వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే యువత, వృద్ధుల్లో వందేభారత్ ట్రైన్‌కి మంచి పాపులారిటీ వచ్చింది. అందుకే..ఇకపైనా వీటి సంఖ్య పెంచాలని భావిస్తోంది కేంద్రం. ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఈ రైళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అనుకుం టున్నారు. ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్‌కి కాషాయ రంగు వేయడాన్ని రాజకీయం చేయొద్దని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తేల్చి చెప్పారు. కాషాయ రంగువేయడం వెనక ఏదైనా రాజకీయ కారణం ఉందా అన్న మీడియా ప్రశ్నలకు ఈ సమాధానమిచ్చారు. కేవలం శాస్త్రీయంగా ఆలోచించి ఈ రంగు వేశామే తప్ప..రాజకీయ ఉద్దేశాలేమీ లేవని స్పష్టం చేశారు. కంటికి బాగా కనిపించే రంగు కావడం వల్లే ఆరెంజ్ కలర్‌ని ఎంపిక చేసినట్టు వివరించారు. కేరళలో సెప్టెంబర్ 24వ తేదీన కసరగడ్ నుంచి తిరువనంతపురం వరకూ కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి వచ్చింది. కాషాయ రంగులో ఉన్న ట్రైన్ అందుబాటులోకి రావడం ఇదే తొలిసారి. ఆ రోజు ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ఒకేసారి 9 వందేభారత్ ట్రైన్స్‌ని ప్రారంభించారు. అయితే...ఆరెంజ్ కలర్ వేయడంపై ప్రతిపక్షాలు మండి పడుతున్నాయి. బీజేపీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్న వాళ్లూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్ట్‌లు పెట్టారు. పార్టీ రంగునే ట్రైన్‌లకు వేసుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అందుకే...అశ్వినీ వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. ఎయిర్‌క్రాఫ్ట్‌లు, షిప్స్‌లో కీలకంగా భావించే ఎశ్రీజీఞఎ ఎనీలీ లకూ ఆరెంజ్ కలర్ వేస్తారని, అవి చాలా క్లియర్‌గా కనిపిస్తాయన్న కారణంతోనే అలా తయారు చేస్తారని వివరించారు. ట్రైన్స్‌కి కాషాయ రంగు వేయడాన్ని రాజకీయం చేయొద్దు. ఇది 100 సైంటిఫిక్‌గా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. సాధారణంగా మన కళ్లకి పసుపు, కాషాయ రంగుల విజిబిలిటీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఐరోపాలో దాదాపు 80% రైళ్లకి ఆరెంజ్, ఎల్లో కాంబినేషన్ రంగులనే వేస్తారు. ఎల్లో ఆరెంజ్ లాగే సిల్వర్ కూడా ఎక్కువగానే కనిపిస్తుంది.

## సంపాదకీయం

# సంక్షేమ పథకాలపైనే ఆశలు

ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ కూసింది. దీంతో ప్రజలకు ఏం చేస్తామో తెలుపుతూ పార్టీలు ఎన్నికల ప్రణాళికలను విడుదల చేశాయి. అయితే, ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్లు వేరైనప్పటికీ సామాన్య అంశాలు చాలా ఉన్నాయి. ఉపాధి కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి ఈ ప్రణాళికల్లో లేవు. ఓటర్లకు ఆకర్షణీయంగా ఓట్లు వేయించుకోవడానికి పరిమితమైన సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపులే కనబడుతున్నాయి. లక్షలాది మంది విద్యార్థులు, యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. లక్షలాది మంది చదువుకున్న వినియోగించుకోవడం కోసం ప్రణాళికలు చేపట్టి పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత. ఈ విషయంలో ఏ పార్టీ మాట్లాడటం లేదు. అసంఘటిత కార్మికులను ప్రభుత్వాలు అసలుకే పట్టించుకోవడం లేదు. కూలీలకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఏర్పాటు చేసి అన్ని సబ్సిడీలను ఆయా పథకాల నగదును ఇందులో జమచేసి అన్నిటికీ ఆధార్ కార్డ్ వలె సమగ్రంగా ఉపయోగపడే విధంగా ఈ స్కీమును ప్రవేశపెడితే ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలకు భరోసా పెరుగుతుంది. 2004లో అనేక పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఏం చేర్చాలని విద్యావంతులను, మేధావులను వ్యక్తిగతంగా అడిగేవి. ఇప్పుడు తమకు తామే నిర్ణయించుకుంటున్నారు. అప్పుడు పనికి వచ్చిన మేధావులు ఇప్పుడు పనికిరాకుండా పోయారు. రాజకీయ, ఓటు బ్యాంకు ప్రయోజనాలు తప్ప, సామాజిక ప్రయోజనాలు, సామాజిక అభివృద్ధి, సంపద పెంపు సంబంధించిన అంశాలు ప్రధాన పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకుండా పోయాయి. ఇదొక దురదృష్టకర పరిణామం. ఇప్పటికైనా ఆయా పార్టీలు ఆయా రంగాల నిపుణులను సంప్రదించి సంపద పెంపు గురించి, ఉపాధి కల్పన గురించి, అసంఘటిత ప్రజల జీవన భద్రత గురించి, ఉన్నత విద్యావంతులకు ఉద్యోగ కల్పన గురించి ఆలోచనలను సేకరించడం ఎంతోఅవసరం. ఇక ఉపాధి కోసం వేరే రాష్ట్రాలు, వేరే దేశాలకు వెళ్లిన వలసనజీవుల సంక్షేమం కోసం ప్రత్యేకమైన ప్రణాళికలేమీ లేవు. వారు తెచ్చే విదేశీ మారక ద్రవ్యంకేంద్రానికి, రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుతున్నది. అందులో సగమైనా, పావు వంతైనా వీరి సంక్షేమం కోసం, వీరి కుటుంబాల అభ్యున్నతి కోసం, జీవన భద్రత కోసం అక్కడికి వెళ్లి వచ్చిన తర్వాత నూతన ఉపాధి, నైపుణ్యాలు సాధించుకోవడం కోసం ప్రత్యేక శిక్షణ, చేయూత, సబ్సిడీ మొదలైనవి వాటి గురించిన ఆలోచనే లేదు. మొత్తానికి ఎన్నికల ప్రణాళికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యమే కనబడుతుంది.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

### - నేడు పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం

### - ప్రాణాలను అర్పించిన పోలీసులకు ఘన నివాళులు

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అను నిత్యం పోరాడుతున్నారు. మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామంటే అది పోలీసులు అప్రమత్తంగా ఉండడం వల్లే. ఉగ్రవాదం, తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అందుకే పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సంఘవ్యతిరేక శక్తులతో పోరాడుతూ కొందరు పోలీసులు అసువులు బాసారు. అలాంటి అమరుల త్యాగాలు మరువలేనివి. వారిని స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ( పోలీస్ ఫ్లాగ్ డే) నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 21వ తేదీ పోలీసు శాఖలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న దినం. భారత చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్స్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు నేలకొరిగారు. అప్పటి నుంచి వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మారక దినంగా జరుపు కుంటూరు .విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది. విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారికి యావత్ పోలీసు శాఖ ఘనంగా నివాళులు అర్పించి, వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిన భూనడానికి పోలీసుల అమరవీరుల దినోత్సవం వేదికగా నిలుస్తోంది.

### పోలీసు అమరవీరుల దినోత్సవ అవిర్భవం ఇలా.....

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా.. పోలీసులు త్యాగాలు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యతనేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామమంమన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, ఖాళీ డ్రస్ ఖరుకుదనం ఉన్న వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేసిన వారందరికీ పాదాభివందనం.

# ఇబ్రహీంపట్నంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నాం

- ప్రతిపక్ష నాయకులకు కూడా ఆదరించినం
- ప్రశాంత నియోజకర్గ జాబితాలో చేర్చిన
- బూతు స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు**

పదిహేను సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉంటూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎలాంటి విధ్వం సాలకు తావు లేకుండా నియోజకవర్గాన్ని ప్రశాంత నియోజకవర్గ జాబితాలో చేర్చమని బిఆర్ఎస్ పార్టీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిచిన బూతు స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు గిట్టని వారు ఎవరెన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా, ఆరోపించినా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు కొనసాగానని గుర్తు చేశారు. అన్ని వర్గాల,కులాల వారిని అక్కున చేర్చుకున్నామని, ఏ పార్టీకి చెందిన వారైనా భేదాలు లేకుండా, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అండగా నిలబడ్డామని తెలిపారు. తనపై ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా, అధికారంలో ఉండి కూడా ఏనాడు ఎవ్వరిని కూడా ఇబ్బందులకు గురిచేయలేదని తెలిపారు. నియోజకర్గం పరిధి ఉన్నటువంటి ఏడు పోలీస్ స్టేషన్లలో కొన్ని గ్రామాలు వివాదాస్పద (రెడ్ మార్క్) గ్రామాలుగా పేరున్న రికార్డులని ప్రశాంత (గ్రీన్ మార్క్) గ్రామాలుగా తీర్చిదిద్దామని తెలిపారు.

### అభివృద్ధికి పెద్దపీట

ఎన్ని సమస్యలు ఎదురైనా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలబెట్టమని తెలిపారు. సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్‌లతో ఉన్న చనువుతో ఇబ్రహీం పట్నం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకుపోయామని అన్నారు. కలెక్టర్ కార్యాలయాన్ని కొంగర కలాన్ కు తెచ్చేదుకు ఎంతో కష్టపడ్డామని, ప్రభుత్వ శాఖల అన్ని ప్రధాన కార్యాలయాలను ఇక్కడే ఏర్పాటు చేసేలా కృషి చేశానని తెలిపారు. ఎన్నో కంపెనీలకు కూడా ఏర్పాటు చేయించామని అన్నారు. మూడోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే, సీఎం కెసిఆర్ సారథ్యంలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలబెడతానని హామీ ఇచ్చారు.

### అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై చేరికలు

ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన అబ్దుల్లాపూర్ మెట్ మండల బూతు స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి మరియు వివిధ గ్రామాలకు చెందిన మరో 20 మంది ఎమ్మెల్యే కిషన్ రెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు జక్కా రాంరెడ్డి , సహకార సంగం ఛైర్మెన్ లెక్కల విఠల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్, సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, దంతూరి మహేందర్ గౌడ్, సురకంటి శ్రీనివాస్ రెడ్డి, సీకా సాయి కుమార్ గౌడ్, ఏసూరి శేఖర్, నల్లోల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు సుప్రీం షాక్

**న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కారును పోలిన గుర్తులు తప్పించాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసుకున్న పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది ఓటర్లకు అన్నీ తెలుసని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీంతో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ తగిలినట్టయ్యింది. సుప్రీం నిర్ణయంతో బీఆర్ఎస్ అధిష్టానం, ఆ పార్టీ అభ్యర్థులు ఆలోచనలో పడినట్లు తెలిసింది. 'భారతీయ ఓటర్లు రాజకీయ నిరక్షరాసులు కాదు. ఓటర్లకు కారు, చపాతి రోలర్, రోడ్డు రోలర్ తేడా తెలియదు అనుకుంటున్నారా?.. ఎన్నికలు వాయిదా వేయాలని మీరు కోరుకుంటున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. కారును పోలిన గుర్తులను తొలగించాలంటూ న్యాయస్థానంలో బీఆర్ఎస్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. చపాతీ రోలర్, రోడ్డు రోలర్, తదితర గుర్తులను ఎన్నికల్లో ఎవరికీ కేటాయించకుండా ఎన్నికల సంఘానికి ఆదేశించాలంటూ బీఆర్ఎస్ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. మునుగోడు ఉప ఎన్నికలో కారును పోలిన గుర్తులతో నష్టపోయామని పిటిషన్‌లో పేర్కొంది. ఈ అంశంపై గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినా సానుకూల తీర్పు రాలేదు. అయితే హైకోర్టు తీర్పు తర్వాత దాదాపు 240 రోజుల తర్వాత సుప్రీంకోర్టుకు రావడం ఏంటి?. అధికార పార్టీగా ఉన్న మీకు ఈ విషయం తెలియదా?' అంటూ బీఆర్ఎస్ పార్టీ న్యాయవాదులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిథాల్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన టిడిపి నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి

**హైదరాబాద్- ప్రభాత సూర్యుడు :** వనపర్తి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో రావుల చంద్రశేఖర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మందా జగన్నాథంతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తరపున 1994, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో ఏపీ ప్రభుత్వ విప్‌గా పని చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడి టీడీపీ ముఖ్య నాయకులు వివిధ పార్టీల తీర్థం పుచ్చుకున్నారు. రావుల మాత్రం టీడీపీలోనే కొనసాగుతున్నారు. చంద్రబాబు ఆయనను పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా నియమించారు. వనపర్తి జిల్లాలో రావుల చంద్రశేఖర్ రెడ్డికి మంచి పట్టుంది.

## కాంగ్రెస్ సీట్ల వ్యవహారంలో గందరగోళం

**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు:** తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే బడుగు బలహీన వర్గాల నుంచి సీఎం అభ్యర్థిని ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే గొనె ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం నాడు అయన ఢిల్లీలో మీడియాతోమాట్లాడారు. బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ వర్గాలనుంచి సీఎం అభ్యర్థి ఉండాలి. బడుగు బలహీన వర్గాల నుంచి సీఎం అభ్యర్థిని ప్రకటించాలని మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,ప్రియాంకగాంధీ, కేసి వేణుగోపాల్ కి లేఖ రాసానని అయన అన్నారు. టికెట్ల కేటాయింపులో బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీలకు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ లో పారాచూట్లకు స్థానం కల్పించారు. సీట్లు అమ్ముకున్నారని నేను అనడం లేదు. సీట్ల వ్యవహారంలో గందరగోళం నెలకొందని అయన అన్నారు.సీట్ల కేటాయింపు పై నిజ నిర్ధారణ కమిటీ వేసి దర్యాప్తు జరపాలి. అనేక సార్లు ఓడిపోయిన తుమ్మలకు కాంగ్రెస్ సిటు ఇస్తుంది. పొంగులేటి,తుమ్మల బిఆర్ఎస్ లో గెలవలేక పోయారు.. కాంగ్రెస్ లో ఎలాగెలుస్తారని ప్రశ్నించారు. కేసీఆర్, కేటిఆర్ కి రాహుల్ గాంధీ కాంగ్రెస్ ను కుటుంబ పాలన అనే అర్హత లేదు. బోథ్ లో కాంగ్రెస్ కి డిపాజిట్లు పోతాయి. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం లోకి రాకపోతే కనుచూపు మేరలో కాంగ్రెస్ కనపడదు. బడుగు బలహీన వర్గాలకు సీఎం పదవి కేటాయిస్తేతెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అయన అన్నారు.

# భలే...భలే..!

## సెకండ్ లీడర్లకు మంచి డిమాండ్

**హైదరాబాద్- ప్రభాత సూర్యుడు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున వేళ పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచారం మొదలు పెట్టేశారు. ఓటర్లకు హామీల మీద హామీలు గుప్పిస్తున్నాయి. హస్తం పార్టీ ఆరు గ్యారెంటీలు ఇస్తే, బీఆర్ఎస్ దాన్ని మించి మేనిఫెస్టోను ప్రకటించింది. కాంగ్రెస్ 5వందలకే గ్యాస్ సిలిండర్ అంటే బీఆర్ఎస్ 4 వందలకే సిలిండర్ ఇస్తామని ప్రకటించింది. ఇలా ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరో అధికార నుంచి తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ 55 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన నియోజకవర్గాలకు రేపో ఎల్లుండో ఖరారు చేయనుంది. బీజేపీ పరిస్థితి ఏంటో ఎవరికి అర్థం కావడం లేదు. ఆ పార్టీలో ఇంత వరకు ఉలుకు పలుకు లేదు. పార్టీ టికెట్ తమకే వస్తుందనే ధీమాతో కొందరు ఆశావహులు, ఇప్పటికే టికెట్ దక్కించుకున్న అధికార పార్టీ నేతలు ప్రత్యర్థుల బలబలాలపైనా ప్రత్యేక దృష్టి సారించారు. మండలాలు, గ్రామాల వారీగా ఆయా పార్టీల్లో బలమైన నాయకులు ఎవరు..? వారి బలహీనతలు ఏమిటి..? వారు పార్టీ ఫిరాయిస్తే గెలుపోటములపై ఎలాంటి ప్రభావం చూపుతుంది..? అనే అంశాలపై బేరీజు వేసుకుంటున్నారు. ద్వితీయ శ్రేణి, మండల స్థాయి, గ్రామ స్థాయి నేతలతో బేరసారాలకు దిగుతున్నారు. గ్రామ, మండలస్థాయి నేతలకు రూ. 3 లక్షల నుంచి రూ. 5లక్షల వరకు నజరానాలు వెనుకాడటం లేదు. కొంచెం పలుకుబడి, ప్రజల్లో గుర్తింపు ఉన్న నేతలకు పది నుంచి 20లక్షలు ఇచ్చేందుకు వెనుకాడటం లేదు. నగదుతో పార్టీల్లోకి వచ్చిన తర్వాత పదవులు కట్టబెడతామని హామీలు ఇస్తున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు అన్ని రాజకీయపార్టీలు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న ద్వితీయశ్రేణి నేతలకు గాలం వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ కోసం కష్టపడ్డా తమకు ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశంతో ఉన్న వారిపై కాంగ్రెస్ పార్టీ కన్నేసినట్లు సమాచారం. ఒక్కో నేతకు రూ. 5 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఇచ్చి వారి సేవల్ని ఎన్నికల్లో వినియోగించుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ద్వితీయశ్రేణి నేతలు అడిగినవన్నీ చేసేందుకు వెనుకాడటం లేదు.తెలంగాణ వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులు తమ నుంచి జారిపోకుండా ఆయా పార్టీల అగ్రనేతలు ప్రత్యేక దృష్టి పెట్టాయి. వారిని మచ్చిక చేసుకుని తమ వైపు తిప్పుకునే పనిలో పడ్డాయి. వచ్చే ఎన్నికల్లో తాము గెలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పిస్తామని, ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. ఇక పార్టీ మారేందుకు సిద్ధమవుతున్న కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చి పార్టీలో కొనసాగే విధంగా ఆయా పార్టీలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు తమ బలం పెంచుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికల్లో ప్రచారాలు, హామీలు ఎలా ఉన్నా ప్రజలను పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి ఓటు వేయించేది మాత్రం ఈ సెకండ్ లెవల్ నేతలే. ఎలక్షనీరింగ్‌లో వీరిది కీలక పాత్ర అందుకే వారిని కలుపుకొని వెళ్లాలని ఈ మధ్య పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు కేసీఆర్ సూచించారు. వారిని మచ్చిక చేసుకోవాలన్నారు. కొందరు అలుగుతారని అలాంటి వారితో మాట్లాడి ప్రచారం చేయించాలన్నారు. ఈగోకు పోతే అసలుకే మోసం అవుతుందని హెచ్చిరంచారు.

## ప్రభుత్వంపై నెట్టేసిన సుప్రీం

స్వలింగ వివాహాలకు సంబంధించి సుప్రీంకోర్టు మంగళవారం ఇచ్చిన తీర్పు సంచలనంగా మారింది. తీర్పును సమర్ధిస్తూ ఒక వర్గం, తీర్పును వ్యతిరేకిస్తూ మరో వర్గం మెయిన్ మీడియాలో, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగిస్తోంది.స్వలింగ వివాహాలకు చట్టబద్ధతను కల్పించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎల్జీబీటీక్యూ వర్గం వారిని హతాశులను చేసింది. సుప్రీంకోర్టు తమ హక్కును గుర్తించి, తమకు అనుకూలంగా తీర్పును వెలువరిస్తుందని వారంతా ఆశించారు. కానీ, స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించే విషయంలో చట్టాలు చేసే ప్రభుత్వాలదే ప్రధాన పాత్ర అని, తమది కేవలం సమీక్షించే బాధ్యత అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అయితే స్వ లింగ పౌరుల హక్కుల పరిరక్షణకు సంబంధించి కొన్ని కీలక ఆదేశాలను మాత్రం వెలువరించింది. స్వలింగ వివాహాలకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. తీర్పుపై ఎల్జీబీటీక్యూ (ఒఉఃఖి) వర్గం ఈ తీర్పుపై తీవ్రమైన అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తోంది. తమ సహ జీవనానికి సుప్రీంకోర్టు వైవాహిక చట్టబద్ధత కల్పిస్తుందని తాము ఆశించామని, కానీ తమ ఆశపై కోర్టు నీళ్లు చల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో, ముఖ్యంగా, ట్విటర్ లో తమ వాదన వినిపిస్తున్నారుసుప్రీంకోర్టు తీర్పులో తమ వర్గం వారిపై పై పై సానుభూతి మాత్రమే కనిపించిందని, తమ సమస్యను సరిగ్గా అర్థం చేసుకుని తీర్పు వెలువరించలేదని ఎల్జీబీటీక్యూ వర్గానికి చెందిన ఒక యూజర్ ట్వీట్ చేశారు. కొన్ని దశాబ్దాలుగా సమాజం నుంచి వివక్షను, హింస ను ఎదుర్కొన్నామని, ఇప్పుడైనా తమకు సమాన హక్కులు లభిస్తాయని ఆశించామని, కానీ తమ ఆశ అడియాసే అయిందని ఆ యూజర్ తన సుదీర్ఘ పోస్ట్ లో ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన కృత్రిమ సానుభూతి వ్యాఖ్యలు తమకు అవసరం లేదని, వారి కృత్రిమ, పైపై సానుభూతి తమకు అవసరం లేదని స్పష్టం చేశారు. "మాటలు మాత్రం చెప్పారు, కానీ, మాకు అవసరమైన నిర్దిష్టమైన చర్యలు మాత్రం చేపట్టలేదు" అని విమర్శించారు. "మా బాధను అర్థం చేసుకోకుండా, మమ్మల్ని, మా సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకుండా, మమ్మల్ని ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై వదిలేశారు" అని మరో ట్విటర్ యూజర్ సుప్రీంకోర్టు తీరుపై స్పందించారు. భారతదేశ వైవాహిక చట్టాల్లో మార్పులు చేసి, లైంగిక సమానత్వాన్ని సాధించడానికి సుప్రీంకోర్టు ప్రయత్నించలేదని మరో యూజర్ విమర్శించారు. సుప్రీంకోర్టుకు శుష్క ప్రియాలని మండిపడ్డారు.స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించకుండా సుప్రీంకోర్టు సరైన తీర్పునే ఇచ్చిందని మరో ట్విటర్ యూజర్ వ్యాఖ్యానించారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని సుప్రీంకోర్టు ఈ తీర్పును ఇచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ తీర్పును ఇచ్చిన ధర్మాసనంలో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తో పాటు జస్టిస్ ఎస్కే కౌల్, జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ హిమ కొహ్లి, జస్టిస్ పీఎస్ నరసింహ ఉన్నారు. జస్టిస్ చంద్ర చూడ్ తో పాటు జస్టిస్ ఎస్కే కౌల్, జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ పీఎస్ నరసింహ వేర్వేరు తీర్పులను రాశారు. దేశంలో స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించే విషయంపై అడుగు దూరంలో ఆగిపోయింది సుప్రీంకోర్టు. చట్టబద్ధతను కల్పిస్తున్నట్టు తీర్పును వెలువరించకపోయినప్పటికీ.. స్వలింగ సంపర్కుల హక్కుల గురించి కీలక వ్యాఖ్యలు చేస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక ఆదేశాలిచ్చింది.భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ పీఎస్ నరసింహతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం కొంతకాలంగా ఈ వ్యవహారంపై విచారణ జరుపుతూ వచ్చింది. ఈ అంశంపై గత మేలో వరుసగా 10 రోజుల పాటు విచారణ జరిగింది.ప్రభుత్వంతో పాటు పిటిషనర్ల తరఫు వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్ పెట్టింది సర్వోన్నత న్యాయస్థానం."ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని అధికార విభజన సిద్ధాంతం (డాక్ట్రిన్ ఆఫ్ సెపరేషన్ ఆఫ్ పవర్స్) అడ్డుకోలేదు. న్యాయస్థానం చట్టాలను చేయలేదు. కానీ ఆ చట్టాలను అర్థం చేసుకుని అమలు చేయగలదు. స్వలింగ సంపర్కుల విషయం కేవలం పట్టణాలకు, సమాజంలోని ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితం కాదు," అని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ చెప్పారు."స్వలింగ సంపర్కుల వివాహాలను కలుపుకునే విధంగా.. ప్రత్యేక వివాహ చట్టాన్ని సవరించాలా? లేదా? అన్నది పార్లమెంట్ చేతుల్లో ఉంది. శాసనపరమైన అంశాలలో జోక్యం చేసుకోవడం కోర్టుకు తగదు,".

## అక్రమ బంగారం స్వాధీనం

**శంషాబాద్ - ప్రభాత సూర్యుడు :** హైదరాబాద్ అబుదాబి ప్రయాణికుడి నుంచి భారీగా అక్రమ బంగారం పట్టుకున్నారు. హైదరాబాద్– శంషాబాద్ నుండి అబుదాబి వెళ్లేందుకు వచ్చిన శ్రీరంగప్ప అనే ప్రయాణికుడి వద్ద కిలోన్నర అక్రమ బంగారం వున్నట్లు అధికారులు గుర్తించారు. నింధితుడి లగేజీ స్క్రీనింగ్ చేసిన సిఐఎస్ఎఫ్ ఆధికారులు అందులో కిలోన్నర బంగారం బిస్కెట్లు గుర్తించారు. బంగారం స్వాధీనం చేసుకున్న సిఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులు నింధితుని కష్టమ్స్ అధికారులకు అప్పగించారు. స్వదేశం నుండి విదేశాలకు అక్రమ బంగారం తరలించి పట్టుబడడం ఎయిర్ పోర్ట్ చరిత్రలోనే ఇదే మొదటి సారి. దుబాయ్, షార్జా, అబుదాబి నుండి అక్రమ బంగారం పట్టుబడడం చూసిన ఆధికారులు మొదటి సారి ఇండియా నుండి విదేశాలకు అక్రమ బంగారం తరలించేందుకు ప్రయత్నించి పట్టుబడడం మొదటిసారి కావడం విశేషం.

## కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** కాంగ్రెస్ బస్సుయాత్ర? తుస్సుమనడం ఖాయమని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ. చీకటి పాలనకు చిరునామా కర్ణాటక అని అన్నారు. గత పదేళ్ల కాలంలో గిరిజన యూనివర్సిటీపై రాహుల్ ఎందుకు నోరుమెదపలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ఒక్కసారైనా ఎందుకు బీజేపీని నిలదీయలేదు. విభజన హామీలపై ఏనాడూ ఎన్డీఏను ప్రశ్నించని రాహుల్ కు తెలంగాణలో పర్యటించే అర్హత లేదు. కర్ణాటకలో ప్రజలకిచ్చిన హామీలన్నీ వందరోజుల్లోనే బొందపెట్టిన పార్టీ మీది. మ్యానిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ప్రభుత్వం మాది. కర్ణాటకలో రైతులకు ఐదుగంటల కరెంట్ కూడా ఇవ్వలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మలు మీరని అన్నారు. రైతులకు 24 గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తూ..తెలంగాణలో సాగును సంబురంగా మార్చిన పాలన మాది. నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణలో నాటకాలకు తెరతీస్తే నమ్మేదెవరు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్




**నిజామాబాద్- ప్రభాత సూర్యుడు :** కాంగ్రెస్ అభ్యర్థుల మలివిడత జాబితా పై ఉత్కంఠ పెరుగుతోంది. తొలి లిస్ట్‌లో 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది పార్టీ. కానీ? అందులో అందరూ ఊహించిన కామారెడ్డి లేకపోవడంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. పార్టీలో కీలకమైన నేత, మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ సాధించిన షబ్బీర్ అలీ పేరు ఫస్ట్ లిస్ట్‌లో లేకపోవడంపై ఆశ్చర్యపోయాయి పార్టీ వర్గాలు. మొదట్నుంటి కామారెడ్డి అంటే షబ్బీర్ అలీ.. షబ్బీర్ అంటే కామారెడ్డి అనిచెబుతోంది కాంగ్రెస్. కానీ? లిస్ట్‌లో పేరు లేకపోవడం ఏంటో అంతు చిక్కడం లేదట పార్టీ నేతలకు. దీన్ని బట్టి చూస్తే? సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డి విషయంలో కాంగ్రెస్ పరంగా సంచలన నిర్ణయాలు ఉంటాయా అన్న సందేహాలు పెరుగుతున్నాయట. గజ్వేల్, కామారెడ్డి రెండు సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు కేసీఆర్. గజ్వేల్ లో ఆయన మీద బీజేపీ నుంచి ఈటల రాజేందర్ పోటీ చేస్తానంటున్నారు. కాంగ్రెస్ నుంచి నర్సారెడ్డి కూడా బలమైన నాయకుడే.ఇక కామారెడ్డి విషయంలో కూడా కాంగ్రెస్ లోతుగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. కెసిఆర్ పై పోటీ చేసే అభ్యర్థి కోసం డిఫరెంట్‌గా ఆలోచిస్తున్నట్టు తెలిసింది. జహీరాబాద్ లోక్‌సభ సీటు నుంచి గతంలో పోటీ చేసిన మదన్‌మోహన్‌రావును బరిలో నిలిపే ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. కెసిఆర్.. మదన్‌మోహన్‌రావు ఇద్దరు ఒకే సామాజిక వర్గం అనే కోణంలో ఆలోచిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. దీంతోపాటు మరో చర్చ కూడా నడుస్తోంది. వాళ్ళు వీళ్ళు కాకుండా? ఏకంగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డే కామారెడ్డి బరిలో దిగే అవకాశం ఉందన్నది కాంగ్రెస్ ఇన్నర్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న మాట.దీన్ని బట్టి చూస్తే? కేసీఆర్‌ని రెండు నియోజకవర్గాల్లో కట్టడి చేయాలన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనవిపిస్తోందంటున్నారు. రేవంత్ రెడ్డి గనుక కామారెడ్డిలో పోటీ చేస్తే గెలుపోటముల సంగతి ఎలా ఉన్నా? పోటీ మాత్రం యమా రంజుగా ఉంటుంది. కామారెడ్డిలో మాజీ మంత్రి షబ్బీర్ అలీకి మంచి ఇమేజ్ ఉంది. వరుసగా ఓడిపోయారన్న సానుభూతి కూడా ఆయనకు ప్లస్ కావచ్చంటున్నారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నా..వేరే ఆలోచన లేకుండా? తన పని తాను చేసుకుంటూ పోతున్నారాయన. అందుకే? షబ్బీర్ బరిలో ఉంటే సానుభూతి వర్కౌట్ అవుతుందని?పార్టీ వేరే ఆలోచన చేసినా అది అంతగా కలిసి వస్తుందా ? లేదా అన్న మరో చర్చ కూడా నడుస్తోంది. అటు ఈ మొత్తం ఎపిసోడ్‌లో షబ్బీర్ అలీ కాస్త సంయమనాన్ని పాటిస్తున్నారట. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్టానం మనసులో ఏముంది? కామారెడ్డి బరిలో నుంచి దిగేది ఎవరన్నది చూడాలి.

### తెలంగాణ ఎన్నికలలలో

# టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణలో హంగ్ ఖాయం బీజేపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది అని బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ పార్టీ నేతలకు చెప్పారు. హంగ్ వస్తే బీజేపీ ఎలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందంటే.. కూటమిలో భాగం అవడం ద్వారా అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందుకే ఎన్నికలకు ముందు పొత్తులుంటాయా.. ఎన్నికల తర్వాతనా అనే దానిపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఎన్డీఏలోకి చంద్రబాబు చేరుతారని గత ఏడాది నుంచి ప్రచారం జరుగుతోంది. కానీ చంద్రబాబు మాత్రం కాలమే నిర్ణయిస్తుందని చెబుతూ కాలక్షేపం చేస్తూ వచ్చారు. చివరికి బీజేపీతో పొత్తులకు సమయం మించిపోయిందన్నారు. ఏపీ అధికార పార్టీ వైసీపీతో బీజేపీ సన్నితంగా ఉంటోంది. ఆ రెండు పార్టీలు దగ్గరగా లేవని చెప్పడానికి .. నిరూపించుకోవడానికి కొన్ని చర్యలు తీసుకోవాలని టీడీపీ అధినేత షరతులు పెట్టారన్న ప్రచారం జరిగింది. కానీ వైసీపీ కి పార్లమెంట్ లో ఉన్న బలం రీత్యా.. బీజేపీ విమర్శలకే పరిమితయింది కానీ.. యాక్షన్ లోకి దిగలేదు. ఈ లోపు తెలంగాణ ఎన్నికలు ముంచుకొచ్చేశాయి. ఎన్టీఆర్ వంద నాణెం విడుదల సందర్భంగా రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు అక్కడ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీజేపీతో పొత్తు కోసం సమయం మించిపోయిందన్నారు. అంటే.. తెలంగాణలో పొత్తులు పెట్టుకునేది లేదని తేల్చి చెప్పేశారు. నిజానికి రాజకీయ పార్టీల పొత్తునకు సమయం లేకపోవడం అనే ప్రశ్నే ఉండదు. ఇవాళ నామినేషన్లకు చివరి రోజు అయితే.. ఆ రోజు కూడా సీట్ల సర్దుబాటు చేసుకుంటారు. కానీ చంద్రబాబు సమయం మించిపోయిందని చెప్పారంటే. బీజేపీతో పొత్తు ఆయనకు ఇష్టం లేదన్నమాట. ఎన్డీఏలోనే ఉన్నానని రోజుకో సారి ప్రకటన చేస్తున్న జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కూడా తెలంగాణలో బీజేపీతో పొత్తుల గురించి మాట్లాడలేదు. తమ పార్టీ పోటీ చేస్తుందని 32 అసెంబ్లీ నియోజకవర్గాల పేర్లను ప్రకటించారు. ఇవన్నీ దాదాపుగా సెటిలర్లు ఓట్లు ఎక్కువగా ఉండే నియోజకవర్గాలు. ఏపీలో టీడీపీతో పొత్తు ప్రకటించారు కానీ.. తెలంగాణలో టీడీపీ గురించి ఆలోచించలేదు. అలాగే ఎన్డీఏలో ఉన్నామని చెబుతున్నా... బీజేపీ గురించి ఆలోచించలేదు. ఏకపక్షంగా తాము ఆ స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ప్రకటన తర్వాత కూడా బీజేపీ నేతలు స్పందించలేదు.చంద్రబాబు అరె?స్టు తర్వాత తెలంగాణ టీడీపీ నేతలు రిలాక్స్ అయ్యారు కానీ.. టీడీపీ సానుభూతిపరులు యాక్టివ్ అయ్యారు. చంద్రబాబుపై నిద్రాణంగా ఉన్న అభిమానం ఒక్కసారిగా తెరపైకి వచ్చింది. ర్యాలీలు చేయడం ప్రారంభించారు. చంద్రబాబనాయుడు అరెస్ట్ తర్వాత ఐటీ ఉద్యోగుల ర్యాలీలకు తెలంగాణ ప్రభుత్వం ఆటంకాలు కల్పించింది. దీంతో మరింత పట్టుదలకుపోయిన ఉద్యోగులు ర్యాలీలు చేశారు. ఆ ర్యాలీలు సెటిలర్లు ఎక్కువగా ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ జరిగాయి. ఇది బీఆర్ఎస్ పార్టీకి కొత్త తలనొప్పి తీసుకు వచ్చింది. ఇప్పటి వరకూ సెటిలర్లు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తూ వస్తున్నారు. ఈ పరిణామంతో వారు దూరమయ్యే పరిస్థితి వచ్చింది. సోషల్ మీడియాలో సెటిలర్లు బీఆర్ఎస్‌కు తప్ప ఎవరికైనా ఓటు వేయమని పిలుపునిస్తున్నారు.బీజేపీ ఒంటరిగా వెళ్లడం కన్నా జనసేన , టీడీపీ కలిస్తే మంచిదని ఆ పార్టీ నేతలు ఇప్పుడు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పై అసంతృప్తితో ఉన్న వర్గాలు తమ వైపు చూస్తారని గట్టి నమ్మకంతో ఉన్నారు. ఒక వేళ ఆ సెటిలర్ల ఓట్లు తారుమారు అయితే.. హంగ్ ఖాయంగా రావొచ్చన్న అంచనాలు ఉన్నాయి. అప్పుడు బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి కీలకం అవుతుంది. అదే జరిగితే బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకున్నా.. బీఆర్ఎస్ కలిసి ఏర్పాటు చేయాలనుకున్నా..క్షణాల్లో చేసేయగలదు. అందుకే పొత్తులపై కొత్త చర్చలు జరుగుతున్నాయి. ఈ అంశంపై మరో వారంలో అందరికీ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సిరిసిల్లకు నేతల క్యూ..!



**కరీంనగర్- ప్రభాత సూర్యుడు :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవడంతో పార్టీల నేతలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బిజీ అయిపోయారు. ప్రచారంలో దూకుడు పెంచడానికి పార్టీ జెండాలు, కండువాలు, బ్యానర్ల కోసం సిరిసిల్లకు క్యూకట్టారు. ఒకేసారి ఐదు రాష్ట్రాల ఎన్నికలు రావడంతో... నేతన్నలు తయారు చేసే జెండాలకు డిమాండ్ ఏర్పడింది. తెలంగాణ ఒక్కటే కాదు ఎన్నికలు జరుగుతున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్, రాజస్థాన్ నుంచి చేనేతలకు ఫుల్ గా ఆర్డర్లు వస్తున్నాయి.వచ్చే నాలుగైదు నెలల్లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిసా, అరుణాచల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆయా రాష్ట్రాల పార్టీలకు సంబంధించిన ఆర్డర్లూ వస్తున్నాయి. ఈ రకంగా టీడీపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన తదితర పార్టీల ప్రచార సామగ్రి ఇప్పుడు అక్కడే తయారవుతోంది. ఒకే గూడు కింద తయారైన ప్రచార సామగ్రి రెడీ అవుతోంది. సిరిసిల్లలో 35 ఏళ్లుగా కాటన్, పాలిస్టర్ వస్త్రాలపై పార్టీల నినాదాలతో పాటు, ప్రచారపు జెండాలు, బ్యానర్లు తయారు చేస్తున్నారు. ఇక్కడ త్రివర్ణ పతాకాలు కూడా తయారవుతాయి. సిరిసిల్లలో తయారయ్యే జెండాలు, బ్యానర్లు తమిళనాడు, బిహార్, మహారాష్ట్ర, ఒడిసా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. జెండాలు, బ్యానర్ల తయారీతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కళకళలాడుతోంది. చేనేతలు, మహిళలకు పార్టీ జెండాలు, నేతలతో కూడిన జెండాల తయారీలో ఉపాధి లభిస్తోంది. సిరిసిల్లలోనే తయారైన పాలిస్టర్ బట్టను హైదరాబాద్‌లో ఆయా పార్టీల గుర్తులతో జెండాలు, బ్యానర్లు, కండువాలు ప్రింటింగ్ చేసి, సిరిసిల్లలో కటింగ్, కుట్టు పనులు చేస్తున్నారు. జెండాలు కుట్టడం ద్వారానే మహిళలు నెలకు రూ.4 వేల నుంచి రూ.5వేల దాకా సంపాదిస్తున్నారు. ఇక్కడ తయారయ్యే జెండాలు వివిధ సైజుల్లో లభిస్తాయి. కండువాల ధరలు రూ.5 ఉంచి రూ.50 దాకా, చిన్న జెండాలు రూ.10, పెద్ద బ్యానర్లు రూ.80లకు తయారు చేస్తున్నారు. డిజిటల్ బ్యానర్లలో పెద్దవి రూ. 250లకు తయారు చేస్తున్నారు. తెలంగాణలోని కీలక పార్టీల నేతలందరూ సిరిసిల్లకు క్యూకడుతున్నారు. పార్టీల జెండాలు, కండువాలు, బ్యానర్లు ప్రత్యేకంగా తయారు చేయించుకుంటున్నారు. మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న బతుకు దయనీయంగా మారుతున్న పరిస్థితుల్లో మువ్వన్నెల జెండాలను తయారు చేసి ఉపాధి పొందుతున్నాడు. ఎన్ని కష్టాలెదురైనా తమ వారసత్వ వృత్తిని కాపాడుకుంటున్న చేనేతలకు ఐదు రాష్ట్రాల ఎన్నికలు రావడంతో చేతి నిండి పని దొరికింది. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూలు రావడంతో చేనేతలు బిజీబిజీ అయిపోయారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలు ఉపయోగించే జెండాలు, కండువాలు, బ్యానర్ల తయారీలో నేతన్నలు, వారి కుటుంబసభ్యులు మునిగిపోయారు. చేతినిండా పనితో వారి కుటుంబాల్లో ఆనందం నెలకొంది. తెలంగాణ నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల ప్రచార సామాగ్రి కోసం సిరిసిల్లకే ఆర్డర్లు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆయా రాష్ట్రాల్లో పార్టీ నుంచి సిరిసిల్ల నేతన్నలకు పెద్ద ఎత్తున ఆర్డర్లు వచ్చిపడుతున్నాయి.

# వ్యవసాయం సరిపోతుందా...

దేశంలో ఎక్కువ మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు?ఇలాంటి వ్యవసాయ రంగాన్ని రైతులకు లాభసాటిగా మార్చేందుకు కేంద్రప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది..రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు విత్తనాలు,ఎరువులు అన్నీ కూడా ప్రభుత్వమే నేరుగా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటుంది.ఈ క్రాపింగ్ నుంచి పండించిన పంటలు అమ్ముకునే వరకూ ఆర్బీకేల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం..వ్యవసాయ వ్యవస్థను నిర్మించడం కోసం సహజ వ్యవసాయాన్ని ఎక్కువగా పాటించడం ప్రధాన మార్గం అని ఆగ్రో ఎకో 2050 నివేదిక పేర్కొంది.సహజ,ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థిరమైన వ్యవసాయ వ్యవస్థనున నిర్మించవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో రైతుసాధికార సంస్థ, ఫ్రెంచ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, మరియు యునైటెడ్ నేషన్స్ యొక్క ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ కలిసి ఈ నివేదికను రూపొందించాయి.సహజ వ్యవసాయం,అగ్రో ఎకాలజీ,పారిశ్రామిక వ్యవసాయం పై అధ్యయనం చేసిన తర్వాత రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై ఈ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు..

ముఖ్యంగా జనాభా పెరుగుదల, వ్యవసాయ ఉత్పత్తుల అవసరం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని 2050 వరకూ అవసరమైన వాటిపై నివేదిక ఇచ్చింది?వ్యవసాయం ద్వారా రాష్ట్రఆనికి స్థిరమైన భవిష్యత్తు మార్గాన్ని ఇచ్చేలా ఆగ్రోఎకో 2050లో పేర్కొన్నారు.రైతులకు మద్దతు ధర ఖచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని పదేపదే అధికారులను ఆదేశిస్తున్నారు? పర్యావరణ అనుకూలంగా ఉండే సహజసిద్ధ వ్యవసాయానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది ప్రభుత్వం?రైతులకు తక్కువ పెట్టుబడితో పర్యావరణ హితంగా ఉండేలా నేచురల్ ఫార్మింగ్ ను ప్రోత్సహిస్తుంది?ఇక రాష్ట్ర సుస్థిర అభివృద్ధికి రాబోయే రోజుల్లో మరింత వృద్ధి రేటు పెరిగేందుకు ప్రకృతి వ్యవసాయం ఉపయోగపడుతుందని తాజాగా వెల్లడించింది..

దీనికి సంబంధించి రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై రైతు సాధికార సమితి పలు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఓ నివేదికను సిద్దం చేసింది.ఆగ్రో ఎకో 2050 నివేదిక ద్వారా రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం- ప్రయోజనాలను వివరించింది.2050లో 60 మిలియన్ల జనాభాను చేరుకుంటుందని అంచనా వేసారు? అయితే పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా ఆహారం,ఉపాధి మరియు ఆర్థిక వృద్ధికి పెరుగుతున్నడిమాండ్‌లను తీర్చడానికి ప్రస్తుతం ఉన్న వ్యవసాయ వ్యవస్థలను పునఃపరిశీలించవలసి ఉంటుందని నివేదికలో పేర్కొన్నారు. అటు పారిశ్రామిక వ్యవసాయం విషయంలో, సింథటిక్ రసాయనాలపై ఆధారపడిన సాంప్రదాయిక విధానం కూడా సగానికి తగ్గించబడింది,2019 నుండి 2050 వరకు వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల ఉంలో 6 శాతం వార్షిక వృద్ధిని సాధించగలదని అంచనా వేసారు.. వ్యవసాయ శాస్త్రం ద్వారా ఆర్థిక రంగం ఆశాజనకంగా ఉందని అధ్యయనం పేర్కొంది.రైతులకు ఆదాయం గణనీయంగా ఉండటంతో పాటు రైతు అభివృద్ధి కి దారి తీస్తుందని పేర్కొంది..అయితే వ్యవసాయంలో ఎదుర్కొటున్న ప్రధాన సవాళ్లలో స్థిరమైన భూ వినియోగం ఒకటని నివేదిక లో పేర్కొన్నారు..సహజ వ్యవసాయం ద్వారా బీడు మరియు బంజరు భూముల పునరుత్పత్తి ఉంటుందని పేర్కొన్నారు..2050 నాటికి సాగు విస్తీర్ణాన్ని 8 మిలియన్ హెక్టార్లకు పైగా పెంచుతుందని పేర్కొన్నారు?వాతావరణ మార్పులను తగ్గించడానికి నేల సేంద్రీయ కార్బన్నేల ఆరోగ్యం మరియు వ్యవసాయ-జీవవైవిధ్యాన్ని సహజ వ్యవసాయం ప్రోత్సహిస్తుందని ఆగ్రోఎకో 2050 లో పొందుపరిచారు..ఈ నివేదికకు సంబంధించిన అధ్యయన ఫలితాలపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో రైతు సాధికార సంస్థ చర్చించింది.సహజ,ప్రకృతి వ్యవసాయం ద్వారా ఒక హెక్టారుకు మొక్కల ఆహార కేలరీల మొత్తం దిగుబడి 2019లో 31వేల కిలో కేలరీలు ఉంటే 2050 నాటికి 36వేల కిలో కేలరీలకు పెరుగుతుందని అంచనా వేసింది.

# కాంగ్రెస్ పార్టీలో డబ్బున్న వారికే టికెట్లు

**ఓదెల జడ్పిటిసి సభ్యుడు గంట రాములు**



పెద్దపల్లి -ప్రభాతసూర్యుడు : కాంగ్రెస్ పార్టీలో డబ్బున్న వారికే టికెట్లు కేటాయిస్తారని ఓదెల జడ్పిటిసి సభ్యుడు గంట రాములు సంచలన ఆరోపణలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్ ఎస్ గార్డెన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీ ఎస్సీలను బానిసలు గా చూస్తున్నారని, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి బీసీలపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. అగ్రవర్ణాలైన రెడ్డి, వెలమ, కమ్మలాంటి డబ్బున్న వారికే టికెట్లు- ఇచ్చి బీసీలను అవమానించార న్నారు. కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల జాబితా లోని 55 మందిలో ఏడుగురు వెలమ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో 45 ఏళ్లపాటు సేవలందించి పీసీసీ చీఫ్‌గా, మంత్రిగా సేవలందించిన బీసీ వర్గానికి చెందిన పొన్నాల లక్ష్మయ్యను బూతులు తిట్టి వెళ్లగొట్టడం అన్యాయమన్నారు. కానీ అదే పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాగం జనార్దన్ రెడ్డిని బతిమిలాడుకోవడం సిగ్గు చేటన్నారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్, నియోజకవర్గంలో రెండు వెలమ, ఒకటి బ్రాహ్మణ, మరొకటి వలస వచ్చిన బీసీ నాయకుడికి టికెట్లు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల పంపిణీ ద్వారా స్థానిక బీసీలకు తీరని అన్యాయం చేశారని, దీనికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. టికెట్ల పంపిణీలో కర్ణాటక ఫార్ములాను అనుసరిస్తామని చెప్పిన నేతలు ప్రస్తుత టికెట్ల పంపిణీలో జరిగిన వ్యవహారంపై ఎలా స్పందిస్తారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బీసీ ఓట్లను కొల్లగొట్టేందు కు బీసీలకు టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెబుతుందని, నిజంగా చెప్పాలంటే బీసీల పట్ల కాంగ్రెస్ అసలు చిత్తశుద్ధి లేదన్నారు. రాహుల్ గాంధీతో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయడం వల్ల అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని, దీనిని బట్టి మిల్లర్ల నుంచి ఎవరు డబ్బులు దోచుకుంటున్నారో అర్థమవుతుందన్నారు. తాను జడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఓదెల మండలంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు తన ప్రమేయం లేకుండా ఎలా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వైఖరికి నిరసనగా తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తిలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భవిష్యత్తు పై నిర్ణయం తెలియజేస్తానన్నారు.

# నిత్యం వేధించే భర్తతో తాను కాపురం చేయలేను

**- తల్లిదండ్రులకు మొర పెట్టుకున్న కూతురు**
**మేళతాళాల నడుమ ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొచ్చిన తండ్రి**




రాంచి - ప్రభాతసూర్యుడు : అత్తవారింట్లో తాను ఉండలేనని, భర్త వేధింపులు భరించలేకపోతున్నానని ఓ కుమార్తె తన తల్లిదండ్రులకు చెప్పింది. నిత్యం వేధించే భర్తతో తాను కాపురం చేయలేనని మొర పెట్టుకుంది. కానీ తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పారు. కాపురం అన్న తర్వాత చిన్నచిన్న గొడవలు ఉంటాయని, కొన్నాళ్లు సర్దుకుపోతే సమస్యలు అవే తీరిపోతాయని సముదాయించారు. కానీ అదే అలుసుగా తీసుకున్న భర్త తన తీరు మార్చుకోక పోగా ఆమెను ఇంకా ఎక్కువగా వేధించడం మొదలు పెట్టాడు. కుమార్తె ద్వారా విషయం తెలుసుకున్న ఆ తండ్రి మనసు విరిగిపోయింది.వేధించే భర్తతో కాపురం చేయించడం కంటే తన కుమార్తెకు విడాకులు ఇప్పించడమే మేలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా తన బిడ్డ మెట్టినింటికి బంధుమిత్రులతో వెళ్లాడు. ఆమెను మేళతాళాల నడుమ బాణసంచా కాల్చుతూ ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొచ్చాడు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరంలో ఈ వింత ఘటన చోటుచేసుకుంది. ఈ నెల 15న జరిగిన ఈ ఊరేగింపునకు సంబంధించిన వీడియోను ఆ తండ్రి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్ అయ్యింది.వివరాల్లోకి వెళ్తే.. రాంచి సిటీకి చెందిన నివసించే ప్రేమ్ గుప్తా అనే వ్యక్తి 2022 ఏప్రిల్‌లో తన కుమార్తె సాక్షి గుప్తాను సచిన్ కుమార్ అనే వ్యక్తికి ఇచ్చి ఘనంగా వివాహం జరిపించాడు. అయితే ఆ తర్వాత కొన్ని రోజులకే సచిన్ నుంచి తన కుమార్తెకు వేధింపులు షూరూ అయ్యాయి. అంతేగాక సచిన్‌కు అంతకు ముందే మరో వివాహం అయినట్లు తెలిసింది. అయినప్పటికీ తల్లిదండ్రుల సూచనతో సాక్షి గుప్తా అతడితో కాపురం చేస్తున్నది. కానీ, వేధింపులు ఎక్కువ అయ్యేసరికి సచిన్‌తో కలసి ఉండటం సాధ్యం కాదని నిర్ణయిం చుకుంది.అదే విషయం తల్లిదండ్రులకు చెప్పింది.సాక్షి గుప్తా నిర్ణయాన్ని ఆమె తండ్రి, ఆమె కుటుంబ సభ్యులు స్వాగతించారు. ఆమెను ఇంటికి తీసుకొచ్చేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మేళతాళాల నడుమ టపాసులు కాలుస్తూ ఆమెను పుట్టింటికి తీసుకొచ్చారు. కుమార్తెలు ఎంతో విలువైన వారని, అత్తింట్లో వారికి ఇబ్బందులు ఎదురైతే పుట్టింటి వారు అండగా ఉండాలని, గౌరవంగా చూసుకోవాలని ప్రేమ్ గుప్తా సూచించారు. మరోవైపు సచిన్‌తో విడాకుల కోసం న్యాయస్థానంలో కేసు వేశారు.

## తెలంగాణ చాలా

# జాగరూకతతో వ్యవహరించే సమాజం

**- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



బోధన్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణ చాలా జాగరూకతతో వ్యవహరించే సమాజమని, ఈ చైతన్యం కలిగిన ప్రజలు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు..బోధన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశం అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల వచ్చినప్పుడు వచ్చి కాంగ్రెస్ నేతలు ఏదో నాలుగు ముచ్చట్లు చెప్పి దానితో నాలుగు ఓట్లు వస్తాయని అనాలోచితమైన చర్య అని విమర్శించారు.నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎంత బలంగా ఉందంటే? ఎక్కడెక్కడి నాయకులు ఇక్కడికి వస్తున్న దాన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. మొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చారని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని, వచ్చే వారందరికీ స్వాగతం తెలిపారు. వచ్చే వారందరికీ స్వాగతం చెబుతున్నాం. వచ్చి మీరు ఏం చెప్తారో చెప్పండి. టూరిస్టులు వచ్చి చూడండి? నిజామాబాద్ మొత్తం తిరగండి. నిజామాబాద్ లో పచ్చబడ్డ పొలాలను చూడండి. మంచిగైన కాలువలను చూడండి. నిండుకుండలా ఉన్న ఎస్సారెస్పీని చూడండి. అన్నీ చూసి వెళ్లిపోండి కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణం చెడగొట్టకండి అని సూచించారు.

# టికెట్ రానివారి ఆవేదన నాకు తెలుసు

**రేవంత్ రెడ్డి**

మేడ్చల్ -ప్రభాతసూర్యుడు : సుధీర్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారు. అయనను మనస్ఫూర్తిగా కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నానని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. నన్ను గల్లీ నుంచి ఢిల్లీకి పంపించడంలో నియోజకవర్గ ప్రజల శ్రమ ఉంది. పాలు అమ్ముకునే వాడొకడు.. సీట్లు అమ్ముకునేవాడొకడు. మామ, అల్లుళ్లకు బుద్ధి చెప్పి నన్ను ఎంపీగా గెలిపించారు. ఇక్కడి ప్రజలకు, ఈ ప్రాంతానికి నేను ఎంతో రుణపడి ఉన్నానని అన్నారు. పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి. జవహర్ నగర్ డంప్ యార్డు నుంచి విముక్తి కల్పించే బాధ్యత మాది. అంతర్జాతీయ ఐటీ కంపెనీలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్ గా మారుస్తాం. మెట్రో రైలును ఈ ప్రాంతానికి పొడగించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సుధీర్ రెడ్డి రాజకీయంగా సముచిత గౌరవం కల్పిస్తాం. టికెట్ రానివారి ఆవేదనను నేను అర్థం చేసుకోగలను. ఎవరిపై మాకు ద్వేషం లేదు. అందరినీ కలుపుకుని పనిచేయాలి. ముందున్న లక్ష్యాన్ని చూడండి.. కార్యకర్తల కష్టాలు చూడండి. కాంగ్రెస్ ను గెలిపించండని అన్నారు.

# ఆకుల లలితను ఆహ్వానించిన వైతెపా నేత

నిజామాబాద్ -ప్రభాతసూర్యుడు : నిజామాబాద్ జిల్లా సీనియర్ నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత గారితో వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్ చర్చలు జరిపారు. పార్టీలో చేరాలని ఆకుల లలితను ని ఆహ్వా ఓనించారు. వైతె పార్టీ ఆహ్వానాన్ని ఆకుల లలిత స్వాగతించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీలో చేరే అంశంపై త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆకుల లలిత తెలిపారు

# కోట్ల రూపాయల పట్టు చీరలు స్వాధీనం

మేడ్చల్ -ప్రభాతసూర్యుడు : బాచుపల్లి పియస్ పరిధిలోని ప్రగతినగర్ లో పంచవటి అపార్ట్మెంట్ పై పోలీసులు దాడి చేసారు. కోట్ల రుపాయలు విలువచేసే పట్టుచీరలను రెండు లారీలతో అపార్ట్మెంట్ లో డంప్ చేస్తున్న సమయంలో పోలీసులుపట్టుకున్నారు. వరంగల్ కాశంపుల్లయ్య , మాంగల్య షాపింగ్ మాల్స్ నుండి మాల్ కొన్నట్టు యాజమాని పోలీసులకు చెప్పాడు. పట్టుచీరల లోడ్ లతో ఉన్న 2లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# 130 కోట్లకు చేరిన సోమ్ము

హైదరాబాద్ -ప్రభాతసూర్యుడు : తెలంగాణ వ్యాప్తంగా తనిఖీల్లో 130 కోట్ల నగలు, నగదును సీజ్ చేశారు పోలీసులు. గుట్టలుగుట్టలుగా పట్టుబడుతున్న డబ్బును చూసి అధికారులు సైతం అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు దాగిన బ్లాక్ మనీ సొమ్ము.. ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయ్. చెక్ పోస్టుల వద్ద నోట్ల కట్టలు గుట్టలుగా బయటకొస్తున్నాయి.తెలంగాణ దంగల్‌లో మనీ, మందు పంపిణీపై ఈసీ నిఘా పెంచింది. ఈసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరమయ్యాయి. టచ్ చేస్తే క్యాష్ కోట్లలో పట్టుబడుతోంది. నగదుతో పాటు ఈసారి నగలు జిగల్మేన్నాయి. మియాపూర్‌లో ఓ కారులో 17 కేజీల బంగారం..17కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇక కవాడీగూడలో 2 కోట్ల 9 లక్షల క్యాష్ పట్టుపడింది. తనిఖీల్లో క్యాష్ కన్నా గోల్డ్ ఎక్కువగా తళుక్కుమంటోంది. ఇప్పటి వరకు దాదాపు 56 కోట్ల నగదు పట్టుపడింది. అందుకు దీటుగా దగ్గర దగ్గర 39కోట్ల విలువైన నగలను సోదాల్లో సీజ్ చేశారు అధికారులు. పట్టుబడిన బంగారం జువెలర్స్ షాప్‌లకు సంబంధించిందని గుర్తించారు. ఐతే రశీదులు,సరైన వివరాలు చెప్పకపోవడంతో పట్టుబడిన బంగారు నగల్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వుందని తెలిసినా కూడా లెక్కా పత్రాల్లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు, నగదు బట్వాడా చేయడం సరికాదన్నారు. సరైన వివరాలు చెప్పకపోవడం వల్లే ఆ సొత్తును సీజ్ చేయాల్సి వచ్చిందన్నారు పోలీసులుఇప్పటి వరకు తనిఖీల్లో 130 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు పోలీసులు. 72 కేజీల బంగారం..422 కిలోల వెండితో పాటు ఖరీదైన 42 డైమండ్లను స్వాధీనం చేసుకున్నారు. క్యాష్, గోల్డ్‌తో పాటు 2 కోట్ల 60 లక్షల విలువ చేసే మద్యాన్ని కూడా చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వారంలోనే 100 కోట్లకు పైగా సొత్తు దొరకడం తీవ్ర కలకాలంరేపుతుంది . ఇటు హైదరాబాద్ సహా జిల్లాల వారీగా తనిఖీలను ముమ్మరం చేశారు అధికారులు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా సోదా చేస్తున్నారు. మరోవైపు మనీ, మద్యం పంపిణీపై పొలిటికల్ సవాళ్లు- ప్రతిసవాళ్ల మోత మోగుతోంది. తెలంగాణ ఎన్నికల సంఘం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌లో పలువురు ఇదే అంశంపై ప్రధానంగా ఫిర్యాదు చేశారు. ఈసీ ఆదేశాలతో ఈసారైనా ప్రలోబాల పర్వానికి కళ్లెం పడుతుందా?లేదంటే మనీ, మద్యం ప్రవాహం మరింత కట్టలు తెగుతుందా?

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక



చిన్న శంకరంపేట్- ప్రభాతసూర్యుడు : అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడవద్దని కచ్చితంగా పద్మాదేవేందర్ రెడ్డి అవినీతి చరిత్రను బయటపెడతామని రామయంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మెదక్ నియోజకవర్గంలోని గణపురం సర్పంచ్ నోముల సబిత, మాజీ ఎంపిటిసి నోముల శ్రీకాంత్, జక్కన్నపేట సర్పంచ్ సిద్ధమ్మ సాయిలు, నాగపూర్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, పేరూరు సర్పంచ్ జానకిరామ్ రెడ్డిలతోపాటు సుమారు 300 మంది అధికార పార్టీ బి ఆర్ఎస్ కు చెందిన నాయకులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యునిగా డాక్టర్ రోహిత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్లని ఎవరైనా ఆపదలో ఉన్నారంటే మీ ముందు నిలుస్తామని ఆయన అన్నారు. అనంతరం జప్తి శివుని గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీమాన్ రెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, మేడి గణేష్ ముదిరాజ్, అడ్వకేట్ జీవన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బతుకమ్మ వేడుకలు

మెదక్- ప్రభాతసూర్యుడు : మెదక్ జిల్లా రామాయంపేట లోని స్నేహ డిగ్రీ కళాశాలలో స్నేహ విద్యాసంస్థల చైర్మన్ వలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్నేహ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించిన విద్యార్థినిలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామాయంపేట తాసిల్దార్ రజనీకుమారి పాల్గొన్నారు. స్నేహ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు.

### పవన్ తో కిషన్ రెడ్డి భేటీ

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : లంగాణ ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చినట్టు కనిపిస్తోంది. ఓ వైపు అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తూనే మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. అందులో భగంగానే జనసేన మద్దతు కోరారు. పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమైన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని రిక్వస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే రానుంది. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించేసి రాజకీయ రణ క్షేత్రంలో దూసుకెళ్తోంది. కాంగ్రెస్ కూడా మొదటి జాబితాను ప్రకటిం చింది. ఇవాళ్టినుంచి రాహుల్, ప్రియాంక తెలంగాణలో పర్యటించనున్నారు. ఇప్పుడు బీజేపీ కూడా స్పీడ్ పెంచినట్టు కనిపిస్తోంది.

### విద్యుత్ డిజిటల్ చెల్లింపులపై అపోహలు వద్దు

**- టి.విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 జిల్లా కార్యదర్శి ఎన్. రాంజీ నాయక్**




జగిత్యాల - ప్రభాతసూర్యుడు : విద్యుత్తు వినియోగదారులు డిజిటల్ చెల్లింపు పై ఎలాంటి అపోహలు పడవద్దని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 జిల్లా కార్యదర్శి ఎన్ రాంజీ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు బిల్లుల చెల్లింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ విధానాల్లో మీ విద్యుత్ బిల్లులు చెల్లించినట్లయితే మీ విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు. అంతే కాకుండా డిజిటల్ ద్వారా బిల్లు చెల్లించగానే అప్డేట్ అవుతుందని దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని అన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి మెరుగైన విద్యుత్తును పొందటానికి సంస్థకు సహకరించాలని వారు కోరారు.. కలెక్షన్ సెంటర్ లోనే బిల్లు చెల్లించడానికి వచ్చినట్లయితే వినియోగదారుల సమయం వృధా అవుతుందని దానికి ప్రత్యామ్నాయంగా ఫోన్ పే, గూగుల్ పే లాంటి డిజిటల్ చెల్లింపులను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో భూమేష్ ,జేఏవో రాజేశం, ఎల్.ప్రకాష్, రమేష్, సుధాకర్ ,ఎండి తాప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

### 'జాతీయ ఉత్తమ నటుడు'కి ఘన స్వాగతం

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : ఢిల్లీలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని తిరిగి హైదరాబాద్కు చేరుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్కు అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. నిన్న జరిగిన ఈ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ నటుడు అవార్డును అల్లు అర్జున్ అందుకున్నారు. ఈరోజు హైదరాబాద్లోని ఆయన నివాసం చేరుకోగా.. వందలాది మంది అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు.

# ఉపాధ్యాయ,మేధావి వర్గాల మద్దతు మహిపాల్ రెడ్డికే

**- నియోజకవర్గంలో గూడెం చేసిన అభివృద్దే గెలుపుకు సోపానం**
**- ఉపాధ్యాయ,మేధావుల సంఘాల నాయకుడు న్యాయవాది డా.సర్దన కిషన్**



పటాన్ చెరు - ప్రభాతసూర్యుడు : రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి మూడవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గూడెం మహిపాల్ రెడ్డికే తమ మద్దతు ఉంటుందని ఉపాధ్యాయ,మేధావుల సంఘాల నాయకుడు న్యాయవాది డాక్టర్ సర్దన కిషన్ తెలిపాడు. బుధవారం ప్రభాత సూర్యుడు దినపత్రిక ప్రత్యేక ప్రతినిధితో డాక్టర్ సర్దన కిషన్ మాట్లాడుతూ..గత రెండు పర్యాయాలు పటాన్చెరువు నియోజకవర్గాన్ని శరవేగంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోయిన గూడెం మహిపాల్ రెడ్డిని మరొక్కసారి గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని. బిఫామ్‌ను మహిపాల్ రెడ్డికి ఇచ్చిన సందర్భంగా తోటి ఉపాధ్యాయ,మేధావుల సంఘం నాయకుల,సభ్యుల తరఫున మహిపాల్ రెడ్డిని కలిసి తమ మద్దతు గూడెంకే ఉంటుందని, రానున్న ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అని సర్దన కిషన్ స్పష్టం చేశారు. మరో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడెం మహిపాల్ రెడ్డికి టికెట్ కేటాయించనందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పాఠశాలల పై ప్రత్యేక దృష్టి పెట్టి విద్య అభివృద్ధికి ఎంతగానో సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణంలో డిగ్రీ కాలేజీ తో పాటు మహిళల కాలేజీని కూడా ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వివాదంలో ఉన్న మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశారం దిశగా కృషి చేసి పెద్ద కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని ప్రజలకు అందుబాటులో తేవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత పది సంవత్సరాలుగా మంత్రి హరీష్ రావుతో కలగొలుపుగా ఉంటూ అధిక నిధులు మంజూరు చేయించి కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలను సైతం అభివృద్ధి చేసిన ఘనత మహిపాల్ రెడ్డికే దక్కుతుందని సర్దన కిషన్ కొనియాడారు. పటాన్చెరువు పట్టణానికి సబ్ రిజిస్టార్ కార్యాలయం, మున్సిఫ్ కోర్టును, గ్రామీణ వ్యవసాయ బ్యాంకును ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది మతసామరస్యాన్ని కాపాడటంలో మహిపాల్ రెడ్డికి ఎవరు చాటిరారని, ఉద్యోగరీత్యా, ఉపాధి రీత్యా, ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న కుటుంబాలకు ఎటువంటి అభద్రతాభావం లేకుండా అండగా ఉంటూ ఆయా కుటుంబాలకు భరోసా ఇస్తున్న మహిపాల్ రెడ్డి గెలుపు ప్రాంత అభివృద్ధికి నాంది అని భావించి, తమ ఉపాధ్యాయ,మేధావి సంఘాలు గూడెం మహిపాల్ రెడ్డి గెలుపుకు గట్టిగా కృషి చేస్తామని ఏకీభవించామని తెలిపారు. మేధావి వర్గాలతోపాటు , నియోజకవర్గ ప్రజలు కూడా మహిపాల్ రెడ్డి గెలుపుకు అండగ ఉండి, గూడెం మహిపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో పటాన్చెరువు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని డాక్టర్ సర్దన కిషన్ పిలుపునిచ్చారు.

# చరిష్మా కలిగిన నాయకుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- మాజీ ఎంపీటీసీ గడ్డం యాదయ్య**



పటాన్ చెరు - ప్రభాత సూర్యుడు :
మూడవ సారి భారీ మెజారిటీతో గెలుపొందే నాయకుడు మా ఎమ్మెల్య్ గూడెం మహిపాల్ రెడ్డినే అని ముత్తంగి మాజి ఎంపీటీసీ, బిఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు గడ్డం యాదయ్య అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి పోటీ చేయాలని నిర్ణయించి, బి ఫామ్ ను గూడెం మహిపాల్ రెడ్డికి అందచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు బి ఆర్ ఎస్ మాదిగ వింగ్ నాయకుడు, ముత్తంగి మాజీ ఎం పీ టీ సీ గడ్డ యాదయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాత సూర్యుడు ప్రతినిధితో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గూడెం మహిపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంపండ వర్గాలను కోరారు. మహిపాల్ రెడ్డి గెలుపును ఏ శక్తి ఆపలేదని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే గూడెం ను నియోజకవర్గ ప్రజలు గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి మహిపాల్ రెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మెట్రో రైల్ ను మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు పొడిగించే కీలక నిర్ణయంలో గూడెం పాత్రను గుర్తించి, మంత్రి మండలి స్వాగతించి మెట్రోను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు పొడిగించే నిర్ణయాన్ని, రాష్ట్ర మంత్రిమండలిలో తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయంతో మహిపాల్ రెడ్డి సేవలను అర్థం చేసుకోవచ్చని అన్నారు. మినీ భారత్ అయిన పటాన్చెరు నియోజకవర్గాన్ని శాంతి భద్రతలను కాపాడడంలో మహిపాల్ రెడ్డి పాత్రను గుర్తించి కారు గుర్తుపై ఓటు వేసి మహిపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉండే గూడెం మహిపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బి ఫారం ను అందజేసినందుకు ముఖ్యమంత్రికి బి ఆర్ ఎస్ మాదిగ వింగ్ నాయకుడు మాజీ ఎంపీటీసీ గడ్డ యాదయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోటీ చేసేందుకే ధైర్యం లేదు

కరీంనగర్ -ప్రభాతసూర్యుడు :
మలాకర్ అన్నపై పోటీ చేసేందుకు అందరూ జంకుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ వాళ్లు హుస్నాబాద్ పారిపోయారు.. బీజేపీ వాళ్ళు పోటీకి వెన్క ముందాడుతున్నారంటూ మంత్రి తెలిపారు. గంగుల మీద పోటీ అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలు కట్టేసినట్టే అంటూ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ మంత్రి మంత్రి మాట్లాడుతూ.. మరోసారి తెలంగాణలో కేసీఆర్ కి అవకాశం ఇవ్వాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెల ంగాణలో ఈ పదేళ్ళలో ఎన్ని మార్పులు వచ్చాయన్నారు. మానేరు నీళ్లకోసం జరిగిన కొట్లాటలు ఇంక కళ్లముందే ఉన్నాయని తెలిపారు. నేడు ఆపరిస్థితి మారింది.. కాళేశ్వరంతో కరీంనగర్ జిల్లా అంత సజీవ జలధారగా మారిందన్నారు. అభివృద్ధికి తోడు సంక్షేమం దీటుగా సాగుతుందని తెలిపారు. కమలాకర్ నాయ కత్వంలో బీసీ సంక్షేమం అద్భుతమైన ప్రగతి సాధిం చామన్నారు. చదువుకునేందుకు గురుకులాలు, విదేశాలకు పోయేవాళ్ళకి కూడా అండగా ఉన్నామన్నారు. హిందూ ముస్లింల మధ్య కొట్లాటలు పెట్టె సన్నాసులు కరీంనగర్ లో ఉన్నారని తెలిపారు. కమలాకర్ చేతిలో చావు దెబ్బ తిని దొంగ ఏడ్పుతో ఎంపీ అయ్యాడంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపీ అయ్యాక కరీంనగర్ కి ఏం చేశారు? ఓ బడి తేలేదు? కనీసం గుడి అయినా తేలేదు.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ దేవుడన్న అంటున్న బండి సంజయ్ చెప్పాలి గ్యాస్ ధర ఎంత పెరిగిందో? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ అందరి నాయకుడు.. హిందూ ముస్లిం అందరికి నేత అన్నారు. కేసీఆర్ గొప్ప హిందువు? యాగాలు యజ్ఞాలు చేశారని, నిజమైన హిందువు ఎవర్ని తిట్టదని అన్నారు. ఇక్కడ ఎంపీ మసీదులు తవ్వుదాం అంటాడు? బొందల గడ్డలు తవ్వడానికా ఎంపీ అయింది సంజయ్ అంటూ మండిపడ్డారు. పునాదులు తవ్వండి.. అభివృద్ధి కోసం పునాదులు వేయండని అన్నారు. చావు నోట్లో తలపెట్టిన కేసీఆర్ ఒకవైపు? తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయిన బీజేపీ కిషన్ రెడ్డి, ఓటుకు నోటు దొంగ థర్డ్ క్లాస్ క్రిమినల్ రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బీమా పథకం తెస్తున్నాం.. అధికారం ఇవ్వండి.. ఆర్నెళ్లలో అమలు చేస్తామన్నారు. కమలాకర్, కేసీఆర్ కి చెప్పినట్టు? రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేయబో తున్నామన్నారు. 15 లక్షల పరిమితితో కేసీఆర్ ఆరోగ్య రక్ష ఇస్తామన్నారు. ప్రవళిక అనే అమ్మాయి చనిపోతే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి కుటుంభం నా దగ్గరకు వచ్చారు.. వారి అమ్మాయిని వేధించారని చెప్పారని తెలిపారు. వారికి న్యాయం చేస్తాం.. ఆ అమ్మాయి తమ్మునికి ఉద్యోగం ఇస్తామని చెప్పామని మంత్రి క్లారిటీ ఇచ్చారు. రాహుల్ వస్తాడు.. ప్రియాంక వస్తుంది.. మోసపోకండి? కార్ గుర్తుకు ఓటేసి కేసీఆర్ ని దీవించండి అని మంత్రి కేటీఆర్ అన్నారు.

### ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు

# నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

జగిత్యాల - ప్రభాతసూర్యుడు: ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. మంగళవారం రాత్రి ఐడీవోసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నవంబర్ 30 న జరుగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల,జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయం లోగా పూర్తి చేయాలని అన్నారు. సి -విజిల్,సువిధ,వంటి వాటి పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని , అవసరమైన సామాగ్రి ముందస్తుగా సమకూర్చలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని,పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనములు సమకూర్చాలని అన్నారు. మాడల్ కోడ్ ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అమలు పరచాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. ఆనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగం పై రూపొందించిన స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి ,రాజేశ్వర్ ,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు

# బ్యాలెట్ ఓటు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

త్వరలో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల శాసనసభ సాధారణ ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. అయితే ఆరోజు జర్నలిస్టలు ఎన్నికల వార్తల సేకరణ విధుల్లో ఉండాలి. అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నుంచి పాసులు పొందాల్సి ఉంటుంది. జర్నలిస్టలతో పాటు ఎన్నికలతో సంబంధం లేని 12 అత్యవసర సేవల రంగానికి చెందిన ఉద్యోగులు సైతం ఇకపై పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. చాలా మంది అత్యవసర సేవల రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ స్వభావం రీత్యా ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి దూరంగా ఉంటున్నారు. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలో వీరికి సైతం ఓటు హక్కు కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 10న ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 60(సీ) కింద ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఇప్పటివరకు కొంత మందికి మాత్రమే బ్యాలెట్ ఓటు వేసే అవకాశం ఉండేది. వారిలో ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది, సర్వీసు ఓటర్లు(సాయుధ బలగాలు), ప్రవాస ఓటర్లు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేవారు. అయితే ఈ సారి ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 40 శాతం, ఆపై వైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏళ్లకు పైబడిన ఓటర్లకు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనుంది. అలాగే జర్నలిస్టులు, ఎన్నికల విధులతో సంబంధం లేని అత్యవసర సేవల విభాగాల ఉద్యోగులకు సైతం పోస్టల్ సదుపాయం కల్పిస్తోంది.నవంబర్ 7 నాటికి దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి చేరితే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తారు.కేంద్ర ఎన్నికల కమిషన్ పలు విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పిస్తోంది. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వే, ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ), పౌర సరఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్, పోలింగ్ రోజు వార్తల సేకరణ కోసం ఎన్నికల సంఘం నుంచి పాస్ పొందిన



జర్నలిస్టలు, అగ్నిమాపక శాఖ అధికారులు బ్యాలెట్ ఓటు వేయొచ్చు.

## ఓట్ల కోసమే నిరుద్యోగులపై ప్రేమ : షర్మిల

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నిరుద్యోగుల బలిదానాల మీద అధికార పీఠం ఎక్కి నిరుద్యోగులనే నిండా ముంచిన దుర్మార్గులు మీరు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా తెలంగాణ మంత్రిపై విమర్శలు గుప్పించారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భ్రుతి అంటూ మీరు చేసిన మోసాలు చాలు.. ఈ నిరుద్యోగుల ఆగ్రహజ్వాలల్లోనే మీ ప్రభుత్వం మంట కలిసిపోతుందని శాపనార్థాలు పెట్టారు. నిన్నటి వరకు టీఎస్‌పీఎస్సీ పారదర్శకంగా పని చేస్తోందన్న కేటీఆర్ ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో ప్రక్షాళన అంటున్నారని, అంటే చిన్నదొర తప్పు అంగీకరించినట్లే కదా? అన్నారు.

ఓట్ల కోసం కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. నాడు పేపర్లు లీకై నిరుద్యోగులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నప్పుడు టీఎస్పీఎస్సీ పారదర్శకంగా పని చేస్తుందని చెప్పారని, ఇప్పుడు టీఎస్పీఎస్సీ ప్రక్షాళన అంటున్నారని విమర్శించారు. అంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్టే కదా? అన్నారు. ఉద్యోగాలు ఇవ్వమని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు మాట్లాడలేదని, కానీ ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బంకుతున్నాడన్నారు. బోర్డు పారదర్శకంగా నడుస్తుందని ప్రకటించింది మీరే..పరీక్షల నిర్వహణలో లోపాలు జరగలేదన్నది మీరే.. ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అంటున్నది మీరేనని కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డ్రామాలన్నీ ఎందుకు దొర? ఓట్ల కోసమే కదా! ఇన్ని రోజులు టీఎస్పీఎస్సీలో జరిగిన అవకతవకలు నిజం.మీరు పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నదే వాస్తవం. ఏళ్ల తరబడి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడి ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని తెలంగాణ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు తెలంగాణ చరిత్రలో నిరుద్యోగ ద్రోహులుగా నిలిచిపోతారన్నారు.

# అంటకాగింది మోడీ, కేడీ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మంత్రి కేటీఆర్ కు టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్ ట్వీట్ చేసారు. నిస్సిగ్గు మాటలు, ఎదురుదాడులు, కేరాఫ్ అడ్రస్ డ్రామారావు. 10 ఏళ్లు అధికారంలో ఉండి అంట కాగింది మోడీ ? కేడీ. కాంగ్రెస్ ఇచ్చినగిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు పాతర వేసింది మోడీ – కేడీ.కాంగ్రెస్ ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును పాతాళానికి తొక్కింది మోడీ ? కేడీ. విభజన చట్టంలోని హామీలను అమలుచేయించలేని దద్దమ్మలం అని నీవే ఒప్పుకుంటున్నావు. తెలంగాణకు ఈ దద్దమ్మ పాలన ఇక అవసరం లేదని అయన పేర్కోన్నారు.

# హనుమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

కుత్బుల్లాపూర్ -ప్రభాత సూర్యుడు : కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ టికెట్ కేటాయించిన కొలను హను మంత్ రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించు కుంటామని కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, జోష్నా శివారెడ్డి, సుమిత్ర జీవేందర్ రెడ్డిలు కొలను హనుమంత్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిసి టీపీసీసీ మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంతో కసరత్తు చేసి అన్నకు టికెట్ కేటాయించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హనుమంత్ రెడ్డికి తమ మద్దతు పూర్తి సహకారం ఉంటుందని పార్టీ ఆదేశాలను శిరసావహిస్తామని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు .పార్టీ కార్యక్రమాలకు ప్రణాళికలు చేపడతామని వారు అన్నారు. అనంతరం నియోజకవర్గంలోగల 125 వ డివిజన్ లో ఉన్న దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిలిపిన అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు .





## ఈశాన్య రాష్ట్రాల
# అభివృద్ధికి పాటుపడతా

- ఇంద్రసేనరెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మలక్ పేట సలీమ్ నగర్ లోని బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి ఇంటి వద్ద కోలాహలం మిన్నంటింది. అయన త్రిపుర గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. దింతో అయన అభిమానులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఇంద్రసేనారెడ్డికి కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ట్విట్టర్ లో శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ త్రిపుర ప్రభుత్వం నుంచి ఉదయం ఫోన్ వచ్చిందన్నారు. బీజేపీలో ఉన్న వారికి గుర్తింపు వస్తుందన్నారు. గవర్నర్ గా నియమించడం పట్ల ఇంద్రసేనారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనకు వచ్చిన ఈ గుర్తింపు మలక్ పేట ప్రజలకు దక్కుతుందన్నారు. మలక్ పేట ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, నడ్డాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ ముగ్గురి మార్గదర్శనంలో పనిచేస్తానన్నారు.

## తెలంగాణ యువకు క్షమాపణ చెప్పాలి

## వైఎస్ షర్మిల రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఓట్ల కోసం కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల విమర్శించారు. నాడు పేపర్లు లీకై నిరుద్యోగులు రోడ్డెక్కి ధర్నాలుచేస్తున్నప్పుడు, టీఎస్పీఎస్సీ పారదర్శకంగా పని చేస్తుందని చెప్పి, ఇప్పుడు టీఎస్పీఎస్సీ ప్రక్షాళన అంటున్నారంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్టే కదా? ఉద్యోగాలు ఇవ్వండని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పలకలేదు గాని. ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బొంకుతున్నాడు. బోర్డు పారదర్శకంగా నడుస్తుందని ప్రకటించింది మీరే. పరీక్షల నిర్వహణలో లోపాలు జరగలేదన్నది మీరే. ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అంటున్నదిమీరే. ఇన్ని డ్రామాలన్ని ఎందుకు దొర? ఓట్ల కోసమే కదా అని నిలదీసారు. ఇన్ని రోజులు టీఎస్పీఎస్సీలో జరిగిన అవకతవకలు నిజం. మీరు పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నదే వాస్తవం. ఏళ్ల తరబడినిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడి ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారు.ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని తెలంగాణ బిడ్డలకు క్షమాపణలు చెప్పండి. నిరుద్యోగుల బలిదానాల మీద అధికార పీఠం ఎక్కి నిరుద్యోగులనే నిండా ముంచిన దుర్మార్గులు మీరు. ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి అంటూ మీరు చేసిన మోసాలు చాలు. ఈ నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలల్లోనే మీ ప్రభుత్వం మంట కలిసిపోతుంది. తెలంగాణ చరిత్రలో నిరుద్యోగ ద్రోహులుగా నిలిచిపోతారు మీరని ఆమెమండిపడ్డారు.

## జంట హత్యల కేసులో
# ముగ్గురికి జీవిత ఖైదు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: ఇబ్రహీంపట్నంలోని కర్నంగూడ కాల్పుల కేసులో ముగ్గురు నిందితులను రంగారెడ్డి జిల్లా కోర్టు దోషులుగా తేల్చింది. మట్టారెడ్డి, ఖాజా మొయినుద్దీన్, భిక్షపతిలకు జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. 2022 మార్చి 1న కర్నంగూడలోని వ్యవసాయ పొలంలో కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి ఘటనాస్థలంలోనే మఅతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు భూవివాదాల కారణంగానే జంట హత్యలు జరిగినట్టు గుర్తించారు.శ్రీనివాస్‌రెడ్డితో ఉన్న భూ వివాదం కారణంగానే మట్టారెడ్డి.. తన వద్ద పనిచేసే ఖాజా మొయినుద్దీన్, భిక్షపతిని హత్యకు ప్రేరేపించాడు. దీంతో వారిద్దరూ దేశవాళి తుపాకీలతో శ్రీనివాస్‌రెడ్డి, అతని అనుచరుడు రాఘవేందర్‌రెడ్డిని కాల్చి చంపినట్టు పోలీసులు పూర్తి ఆధారాలు సేకరించారు. ప్రధాన నిందితుడు మట్టారెడ్డితో పాటు కాల్పులు జరిపిన ఖాజా మొయినుద్దీన్, భిక్షపతిని అదే నెల 3న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో పూర్తి ఆధారాలతో పాటు సాక్షులను ప్రవేశపెట్టారు. విచారణ నిర్వహించిన కోర్టు ముగ్గురినీ దోషులుగా తేల్చి.. జీవితఖైదు విదిస్తూ తీర్పు ఇచ్చింది.

## కేసీఆర్ అవినీతిపై
# ఎందుకు దర్యాప్తు చేయడంలేదు

## రాహుల్ గాంధీ

భూపాలపల్లి - ప్రభాత సూర్యుడు



రెండవరోజు భూపాలపల్లి నుంచి కాంగ్రెస్ విజయభేరి యాత్ర ప్రారంభమయింది. ఈ యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్బాబు, మధుయాష్కీ, పొంగులేటి, ఇతర నేతలు పాల్గోన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూకేసీఆర్ అవినీతిపై ఎందుకు దర్యాప్తు చేయడం లేదని బీజేపీని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపై ఈడీ, సీబీఐ ఎందుకు ఫోకస్ పెట్టలేదని ఆయన అడిగారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ప్రజల సంపదనుప్రజలకే పంచుతామని అన్నారు. ఉదయం భూపాలపల్లి నుండి కాటారం వరకు బస్సులో రాహుల్ గాంధీ చేరుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, కేసీఆర్ తన అవినీతిని పక్క రాష్ట్రాలకుకూడ విస్తరించారని ఆరోపించారు. దేశంలోనే అవినీతి ప్రభుత్వం తెలంగాణలో అన్నారు. కేసీఆర్ సర్కార్ అవినీతి కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవినీతికి పాల్పడుతున్నకేసీఆర్ పై ఎలాంటి చర్యలు లేవన్నారు. యాత్ర గురువారం నాడు కాటారం, కొయ్యూరు, మంథని మీదుగా పెద్దపల్లి వరకు కొనసాగింది.

## సింగరేణి కార్మికుల త్యాగాన్ని
# కేసీఆర్ సర్కార్ మరచిపోయింది

## టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

భూపాలపల్లి - ప్రభాత సూర్యుడు

తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యక్ష భాగస్వాములు. జెండాలను ఎజెండాలను పక్కనబెట్టి అంతా ఏకమైతే తెలంగాణ సాకారమైందని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు కాంగ్రెస్ బస్సు యాత్రలో భాగంగా అయన సింగరేణి కార్మికులతో మాట్లాడారు. మీ త్యాగాన్ని బీఆరెస్ ప్రభుత్వం మరిచిపోయింది. సకలజనుల సమ్మెలో మీరు భాగస్వాములు కాకపోతే.. తెలంగాణ సాకరమయ్యేదా? కార్మికుల వైపు ఉన్నామనేది వాళ్లే, ప్రభుత్వంలో ఉన్నది వాళ్లే. సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నది వాళ్లే. ఒకే ఒక్క అధికారిని సింగరేణికి పెట్టి దివాళా తీయించారు. వారి తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారు. సింగరేణిని ప్రయివేటు పరం చేయడంలో బీఆరెస్ ఒప్పుకుంది నిజం కాదా. అరబిందో కు మైన్ అప్పగించింది నిజం కాదా. తాడిచర్ల మైన్ ను నీ అనుయాయులకు అప్పగించింది నిజం కాదా. నైని కోల్ మైన్ ను ఆదానీకి కట్టబెట్టాలని చూసింది నిజం కాదా. మైన్ ను ప్రయివేట్ పరం చేయడాన్ని అడ్డుకున్నది మేం కాదా. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. సింగరేణి ఎన్నికలను జరపకుండా కేసీఆర్ ఎందుకు తప్పించుకుంటున్నారు. జెన్ కో బిల్లులు కట్టి ఉంటే, ఓపెన్ కాస్ట్ మైన్ లు ప్రయివేటు పరం చేయకుండా ఉంటే ఎన్నికలు జరిపేవారు కాదా. డిసెంబర్ 27న సింగరేణి ఎన్నికలు జరగాలంటే డిసెంబట్ 3న కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. తెలంగాణ సాధించిన కార్మికులుగా మిమ్మల్ని గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. తెలంగాణను గుల్ల చేసిన ఈ పందికొక్కుల పని పెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుందని అన్నారు.

## దేశానికే టీచింగ్ పాయింట్ తెలంగాణ

### మంత్రి కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

"మంథని దాకా వెళ్లారు.. పక్కనే కాళేశ్వరం. .ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించండి" అని మంత్రి కేటీఆర్ గురువారం ట్వీట్ చేశారు. 'దేశ సాగునీటి రంగ చరిత్రలోనే..అతి గొప్ప మానవ నిర్మిత ఇంజినీరింగ్ అద్భుతాన్ని చూసి తరించండి. సముద్రంలో కలుస్తున్న గోదావరిని ఒడిసిపట్టి.. బొట్టుబొట్టును ఎలా తెలంగాణ మాగాణాల్లోకి మళ్లీస్తున్నామో అర్థం చేసుకోండి. నీళ్లు పల్లమే కాదు.. బలమైన సంకల్పం ఉంటే ఎత్తుకు ఎలా పరుగులు పెడతాయో తెలుసుకోండి. పాతాళంలో ఉన్న గోదావరి నీటిని.. ఆకాశానికి ఎత్తిపోసే బాహుబలి మోటార్ల బలాన్ని స్వయంగా బేరీజు వేసుకోండి. మొగులు వైపు చూసే దిగులు లేకుండా.. లక్షలాది మంది రైతులకు కొండంత ధీమా ఇచ్చిన కాళేశ్వరంపై పసలేని విమర్శలు ఇకనైనా మానుకోండి .కాంగ్రెస్ హయాం నాటి ఆకలి కేకల తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో దేశం కడుపు నింపే అన్నపూర్ణగా ఎలా ఎదిగిందో కళ్లారా చూడండి' అంటూ ట్విటర్ వేదికగా రాహుల్‌కు సూచించారు.

**ఎదురు దాడులకు కేరాఫ్ అడ్రస్ డ్రామారావు మంత్రి కేటీఆర్‌కు రేవంత్ కౌంటర్ ట్వీట్**

బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయమంటూ మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కౌంటర్ ట్వీట్ చేశారు. నిస్సిగ్గు మాటలకు, ఎదురుదాడులకు కేరాఫ్ అడ్రస్ డ్రామారావు అంటూ కేటీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. 10 ఏండ్లు అధికారంలో ఉండి అంట కాగింది మోడీ- కేడీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు పాతరేసింది బీజేపీ, బీఆర్ఎస్ విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును పాతాళానికి తొక్కింది కూడా ఆ రెండు పార్టీలేనని తెలిపారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయించలేని దద్దమ్మలం అని తమరే ఒప్పుకుంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణకు కేసీఆర్ లాంటి దద్దమ్మ పాలన ఇక అవసరం లేదంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

# తెలంగాణకు భారీగా కేంద్ర బలగాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కేంద్ర బలగాలను పంపించాలని నిర్ణయించింది. దీంతో 20 వేల బలగాలు మరో 2 రోజుల్లో తెలంగాణకు రానున్నాయి. ఇప్పటికే, రాష్ట్ర ఎన్నికల అధికారులు, పోలీసులు సమన్వయంతో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ నగదు స్వాధీనం చేసుకుంటున్నారు.రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘ సూచనల మేరకు, కేంద్ర హోం శాఖ 100 కంపెనీల నుంచి 20 వేల కేంద్ర బలగాలను రాష్ట్రానికి పంపించనుంది. మరో 2 రోజుల్లో ఈ బలగాలు రంగంలోకి దిగనున్నాయి. ఒక్కో కంపెనీలో అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఇండో టిబిటెన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్, సశస్త్ర సీమాబల్ వంటి బలగాలకు చెందిన 60 నుంచి 80 మంది సిబ్బంది వరకూ ఉంటారు. కేంద్ర బలగాలు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక పోలీసులను సమన్వయం చేసుకుని బందోబస్తు నిర్వహించనున్నాయి. కీలక ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాల ఏర్పాటు సహా సరిహద్దుల్లోనూ తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేసుకోనున్నాయి. ప్రధానంగా సమస్యాత్మక కేంద్రాల్లో ఈ బృందాలు దశల వారీగా కవాతు నిర్వహించనున్నాయి. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ఈ బృందాలు చర్యలు చేపట్టనున్నాయి. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఫ్లాగ్ మార్చ్ ల ద్వారా భరోసా కల్పించనున్నాయి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎంపిక చేసిన కొన్నింటి వద్ద ఈ బలగాలు సొంతంగానే విధులు నిర్వహించనున్నాయి. మరికొన్ని కేంద్రాల వద్ద స్థానిక పోలీసులతో కలిసి బందోబస్తు నిర్వహిస్తారు. పోలింగ్ ముందు రోజే సమస్యాత్మక కేంద్రాలను తమ ఆధీనంలోకి ఈ బలగాలు తీసుకుంటాయి. అలాగే, ఈవీఎంలను భద్రపరిచే కేంద్రాలు సైతం వీరి ఆధీనంలోనే ఉండనున్నాయి. ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించడం, పోలింగ్ అనంతరం తిరిగి వాటిని స్ట్రాంగ్ రూంలకు తరలించే ప్రక్రియ అంతా వీరి ఆధ్వర్యంలోనే జరగనుంది. బందోబస్తు విధులతో సహా డబ్బు, మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీల్లోనూ ఈ బలగాలు నిమగ్నం కానున్నాయి. మరోవైపు, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ రూ.243 కోట్లకు పైగా విలువైన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2018 ఎన్నికల్లో మొత్తంగా రూ.103 కోట్ల విలువైన నగదు సీజ్ చేయగా, ఈసారి కేవలం 10 రోజుల్లోనే అంతకు రెట్టింపు సొమ్ము పట్టుకోవడం గమనార్హం. గురువారం ఒక్క రోజే తనిఖీల్లో రూ.78.03 కోట్ల సొత్తు పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో రూ.120.40 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులు పట్టుబడ్డాయి. గత 24 గంటల్లో 83 కిలోల బంగారం, 213 కిలోల వెండి, 113 క్యారెట్ల వజ్రాలు స్వాధీనం చేసుకున్నారు.అయితే, పోలీసుల తనిఖీలపై సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, సరైన ఆధారాలు సమర్పిస్తే 48 గంటల్లోనే మీ నగదును తిరిగి ఇచ్చేస్తారని ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే, వీటి విలువ రూ.10 లక్షల్లోపు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. దీని కోసం ప్రతి జిల్లాలోనూ గ్రీవెన్స్ సెల్ ను ఈసీ ఏర్పాటు చేసింది. పోలీసుల తనిఖీల్లో చిక్కిన నగదు, బంగారు ఆభరణాల యజమానులు ఈ సెల్ ఛైర్మన్ ను సంప్రదించి సరైన ఆధారాలు సమర్పిస్తే నగదు తిరిగి ఇచ్చేస్తారని తెలిపింది.

# రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు మర్రిపెల్లి సత్యమ్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు

బీజేపీ, బీఆర్ఎస్ , ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని మూడు పార్టీలు కలిసి పని చేస్తాయని కాంగ్రెస్ ఎక్కడ పోటీ చేసిన అక్కడ ఎంఐఎం పోటీ చేస్తుందని దానికి బీజేపీ మద్దతు తెలుపుతుందని చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని మూడు పార్టీలు ఒకే భావ సారూప్యత కలిగిన పార్టీలు కాదనే విషయం తెలియని ఒక రాజకీయ పరిపక్వత లేని నాయకుడు రాహుల్ గాంధీ అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు మర్రిపెల్లి సత్యమ్, భూమి రమణ కుమార్, తిరుమల వాసులు విమర్శించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2004 జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో కలిసి పోటీ చేసి అధికారాన్ని పంచుకోవడం దానికి ఎంఐఎం మద్దతు తెలిపిన విషయం రాహుల్ గాంధీకి తెలియకపోవడం దురదృష్టకరం అన్నారు.తెలంగాణా ఇచ్చామని పదే పదే చెప్తున్న రాహుల్ గాంధీ 1969 లో కాంగ్రెస్ పాలనలో తెలంగాణా తొలిదశ ఉద్యమం ప్రారంభం అయి 369 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసుకోవాలని అన్నారు. మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో డిసెంబర్ తొమ్మిది 2009 సంవత్సరంలో సోనియా గాంధీ జన్మదినం సందర్బంగా ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును ప్రకటించి ఆంధ్రపెత్తందార్ల రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రకటించిన తెలంగాణ నువ్వు ఉపసంహారించు కొని 1,200 మంది యువత, విద్యార్థుల చావుకు కారణం అయింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు.గత సంవత్సరంలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి బీఆర్ఎస్ , ఎంఐఎం పార్టీలు చెట్టాపట్టాలు ఏసుకొని ఓటేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇందుకు ఉదాహరణ 2009 ఎన్నికల్లో గెలిచినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 7 గురు కాంగ్రెస్ లో కలిస్తే 2018 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో చేరింది నిజం కాదా బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు పరస్పర అవగాహనతో పని చేస్తున్నాయని విమర్శించారు.1200 మంది అమరవీరుల ఉసురు తలిగి బంగాలఖాతంలో కలిసి పోతుందని జగిత్యాలలో రాహుల్ సభలో జనం లేక వెలవెలబోయి బస్సు యాత్ర కాస్త తుస్సు యాత్ర అయిందని వారు ఏద్దేవా చేశారు..

## మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ చనిపోతే 30 లక్షల నష్టపరిహారం

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు :** మ్యాన్‌హోల్ పారిశుద్ధ్య కార్మికుల మరణాల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ ప్రాణాలు విడుస్తున్న కార్మికులకు స్థానిక ప్రభుత్వాలు 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఓ కేసులో తెలిపింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, అరవింద కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. మాన్యువల్ స్కావెంజర్‌గా పనిచేస్తూ వైకల్యానికి గురైతే వారికి 20 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు తెలిపింది. మాన్యువల్ స్కావెంజింగ్ కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది. స్వల్ప స్థాయిలో ఎవరైనా డ్రైనేజీ వర్కర్‌కు వైకల్యం సంభవిస్తే వారికి 10 లక్షలు ఇవ్వాలని కోర్టు తీర్పునిచ్చింది. సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేస్తూ గత అయిదేళ్లలో దేశంలో సుమారు 347 మంది మరణించారు. దాంట్లో యూపీ, తమిళనాడు, ఢిల్లీ రాష్ట్రాలు ముందున్నాయి.




Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215